జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 348 | హైదరాబాద్, అక్టోబరు 08 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## ఆసుపత్రుల సామర్థ్యం మరింత పెరిగింది: మోదీ



న్యూఢిల్లీ, అక్టోబరు 07 ప్రజాపాలన ప్రతినిధి: మన దేశంలో ఆసుపత్రుల సామర్థ్యం మరింత పెరిగిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. పీఎం కేర్స్ నిధి క్రింద కొత్తగా 4,000 ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని హృషీకేశ్‌లో ఉన్న అఖిల భారత వైద్య, విజ్ఞాన శాస్త్రాల సంస్థ (ఎయిమ్స్)లో గురువారం జరిగిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 35 పీఎస్ఏ ఆక్సిజన్ ప్లాంట్లను ప్రారంభించారు. పీఎం కేర్స్ నిధి క్రింద రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 35 ప్రెజర్ స్వింగ్ అడ్‌సార్ప్షన్ (పీఎస్ఏ) ఆక్సిజన్ ప్లాంట్లను మోదీ ప్రారంభించారు. కోవిడ్-19 మహమ్మారిపై పోరాడేందుకు భారత దేశం అతి తక్కువ సమయంలో సదుపాయాలను కల్పించిందని, ఇది దేశ సామర్థ్యాన్ని వెల్లడిస్తోందని మోదీ అన్నారు. దేశంలో టెస్టింగ్ ల్యాబ్‌ల సంఖ్య ఒకటి నుంచి 3,000కు పెరిగిందని, మాస్కులు, కిట్లను దిగుమతి చేసుకునే దశ నుంచి వాటిని తయారు చేసే స్థాయికి ఎదిగామని, ఎగుమతిదారుగా వేగంగా దూసుకెళ్తున్నామని చెప్పారు. దేశంలోని అన్ని జిల్లాల్లోనూ పీఎస్ఏ ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటవుతాయని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) తెలిపింది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు పీఎం కేర్స్ నిధి క్రింద 1,224 పీఎస్ఏ ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటయ్యాయని పేర్కొంది. వీటిలో 1,100 ప్లాంట్లు ప్రారంభమయ్యాయని, రోజుకు 1,750 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను అందజేస్తున్నాయని తెలిపింది.

## కేంద్రం రాష్ట్రాల..
# హక్కులను హరిస్తోంది
## ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్,అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ సగటుకు ఆదాయాన్ని సమకూర్చే నాలుగు ఉత్తమ రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని ఆర్బీఐ కితాబిచ్చింది. ఇది తెలంగాణ సాధిస్తున్న ప్రగతి అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని చాలాసార్లు చెప్పాం. అందుకే ఇవాళ ఇండియాలో నంబర్ వన్ శాలరీ మన ఉద్యోగులకు ఇస్తున్నాం. మన దగ్గర నుంచి కేంద్రానికి పోయే నిధులు ఎక్కువ. అక్కడ్నుంచి చాలా తక్కువ నిధులు వస్తాయి. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా రావాల్సిందే అని చెప్పారు. కేంద్రం నుంచి వచ్చేది కేవలం సీఎస్ఎస్ మాత్రమే అని తెలిపారు. శాసనసభలో పల్లె ప్రగతిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు.కేంద్రం రాష్ట్రాల హక్కులను హరిస్తోంది. రాష్ట్రాల హక్కులపై కేంద్రంతో పోరాడుతాం. ఇటీవలే తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా లేఖ రాశారు. ఒక ప్రాంతీయ పార్టీ నేతగా కేంద్రం తీరును వ్యతిరేకిస్తున్నాను. గ్రామపంచాయతీల అభివృద్ధికి అక్టోబర్ వరకు ప్రతి నెల రూ. 227 కోట్లు విడుదల చేశాం. గ్రామపంచాయతీలకే కాకుండా అర్బన్ లోకల్ బాడీస్ కు రూ. 112 కోట్లు విడుదల చేస్తున్నాం. (మిగతా 3లో..)

### లఖింపూర్ ఖేరీ కేసులో ..
## అజయ్ మిశ్రా కుమారుడికి సమన్లు



ఉత్తరప్రదేశ్, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరీ లో రైతుల పైకి కారుతో దూసుకుపోయిన కేసులో ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయకపోవడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో యూపీ పోలీసులు స్పందించారు.రైతుల మృతికి కారకుడంటూ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి అజయ్ మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రాకు ఎట్టకేలకు పోలీసులు సమన్లు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. లఖింపూర్ కేసులో ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని లక్నో ఐజీ లక్ష్మీ సింగ్ తెలిపారు. ప్రస్తుతానికి ఇద్దరు అనుమానితులను విచారిస్తున్నట్లు చెప్పారు.

### ఫోర్బ్స్ ఇండియా
## ధనవంతుల లిస్టులో ముఖేష్ అంబానీ టాప్



ముంబై, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనికుల గురించి సమాచారం అందించే మ్యాగజైన్ ఫోర్బ్స్.. భారత్ కు చెందినా 2021 ఇయర్ ధనవంతుల లిస్టును విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖేష్ అంబానీ మొదటి స్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ ప్రకారం.. ప్రస్తుతం ముఖేష్ అంబానీ నికర విలువ 9270 మిలియన్ డాలర్లు, (మిగతా 2లో..)

## సాహిత్యంలో నోబెల్ విజేత అబ్దుల్‌రజాక్



స్టాక్‌హోం,అక్టోబరు 07 ప్రజాపాలన ప్రతినిధి: సాహిత్యంలో నోబెల్ బహుమతి, 2021ని టాంజానియా నవలా రచయిత అబ్దుల్‌రజాక్ గుర్నాహ్ గెలుచుకున్నారు. సంస్కృతులు, ఖండాల మధ్య అగాధంలో శరణార్థుల స్థితిగతులు, వలసవాదం ప్రభావాలను రాజీ లేకుండా, కారుణ్యంతో చొచ్చుకెళ్లి పరిశీలించినందుకు ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద ఆయనకు 1.14 మిలియన్ డాలర్లు లభిస్తాయి. బ్రిటన్‌లో నివసిస్తున్న గుర్నాహ్ 'పారడైజ్', 'డిజెర్షన్' వంటి నవలలను ఆంగ్లంలో రాశారు. స్వీడిష్ డైనమైట్ ఇన్వెంటర్, సంపన్న వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వీలునామా ప్రకారం ఈ పురస్కారాలను 1901 నుంచి అందజేస్తున్నారు. గతంలో ఎర్నెస్ట్ హెమింగ్వే, గాబ్రియేల్ గార్షియా మార్క్వెజ్, టోనీ మోరిసన్ వంటి నవలా రచయితలు, పాబ్లో నెరుడా, జోసఫ్ బ్రాడ్‌స్కై, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి కవులు సాహిత్యంలో నోబెల్ బహుమతులను పొందారు. మెమోయిర్స్ రాసినందుకు విన్‌స్టల్ చర్చిల్‌కు ఈ పురస్కారం లభించింది. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, ఫిజియాలజీ లేదా మెడిసిన్, సాహిత్యం అంశాల్లో నోబెల్ పురస్కారాలను ఈ అకాడమీ అందజేస్తుంది.

## ప్రమాణ స్వీకారం చేసిన దీదీ



కోల్‌కతా, అక్టోబరు 07 ప్రజాపాలన ప్రతినిధి: భవానీపూర్ ఉప ఎన్నికలో గెలిచిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేడు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జగదీప్ ధనకర్ సమక్షంలో మమతతోపాటు టీఎంసీ నేతలు అమీరుల్ ఇస్లామ్, జాకీర్ హొసైన్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో నందిగ్రామ్ నుంచి పోటీ చేసిన మమత బీజేపీ నేత సువేందు అధికారి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.అయినప్పటికీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మమత ఎమ్మెల్యేగా గెలవడం అనివార్యమైంది. దీంతో భవానీపూర్ నుంచి బరిలోకి దిగారు. గత నెల 30న భవానీపూర్‌తోపాటు ముర్షిదాబాద్ జిల్లాలోని జంగీపూర్, షంషేర్‌గంజ్ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. భవానీపూర్ నుంచి మమతా బెనర్జీ బరిలోకి దిగగా.. ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ నేత ప్రియాంక టిబ్రేవాలా పోటీ చేసి 58 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు.

## హైకోర్టుకు ఏడుగురు న్యాయమూర్తుల నియామకానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ హైకోర్టుకు ఏడుగురు న్యాయమూర్తుల నియామకానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏడుగురు న్యాయాధికారులకు కేంద్రం సూచించినట్లు సమాచారం. ఆగస్టు 18న న్యాయాధికారుల కోటాలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల నియామకానికి ఏడుగురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. సీజేఐ ఎన్వీ రమణ, జస్టిస్ యూ లలిత్, జస్టిస్ ఖన్విల్కర్‌తో కూడిన ధర్మాసనం, ఇటీవల తెలంగాణ (మిగతా 3లో..)

# కొత్త ట్రిబ్యునల్ ముందు పీటముడి

### అంత సులువు కాదంటున్న కేంద్రం
### కొత్త కృష్ణా ట్రిబ్యునల్‌కు న్యాయశాఖ చెక్




హైదరాబాద్, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా జలాల పున:పంపిణీకి కొత్త ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయాలన్న తెలంగాణ డిమాండ్‌కు కేంద్ర న్యాయశాఖ చెక్ పెట్టింది. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకతో పాటు దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ అంగీకరించకపోవడంతో కేంద్రం ఎటూ తేల్చుకోలేకపోతోంది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును త్వరగా నోటిఫై చేయాలని ఎగువ రాష్ట్రాలు కేంద్రంపై వత్తిడి తీసుకొస్తున్నాయి. ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసీలను మాత్రమే ప్రాజెక్టుల వారీగా ఇరు రాష్ట్రాలకు కేటాయించాల్సి ఉంటుందని, ఎగువ రాష్ట్రాలను ఇందులోకి లాగాల్సిన అవసరం లేదని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టులు తేల్చి చెప్పడంతో కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై కేంద్రం మల్లగుల్లాలు పడుతోంది.

సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్ ను ఉప సంహరించుకున్న నేపథ్యంలో కొత్త ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయాలని మరో సారి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. నీటి కేటాయింపుల్లో తమకు జరిగిన నష్టాన్ని సవరించేందుకు అంతర్రాష్ట్ర జలవివాదాల చట్టం లోని సెక్షన్ 3 ప్రకారం కొత్త ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయాలన్నది తెలంగాణ డిమాండ్. అయితే ఈ డిమాండ్ ను ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటకలు వ్యతిరేకించడానికి అనేక కారణాలున్నాయి.

**తెలంగాణ వాదన ఇది..**

కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలన్న తమ డిమాండ్ కు అనేక కారణాలున్నాయని తెలంగాణ వాదిస్తోంది. కృష్ణా జలాల కేటాయింపుల్లో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్నది తెలంగాణ వాదన. అంతేకాకుండా కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో 68.5శాతం ఉన్నా నీటి కేటాయింపులు మాత్రం మొత్తం కేటాయింపుల్లో కేవలం 35శాతం మేరకే ఉన్నాయని తెలంగాణ చెబుతోంది. ఏపీలో కృష్ణా పరీవాహక ప్రాంతం కేవలం 31.5శాతం మాత్రమే ఉన్నా మొత్తం జలాల్లో 62శాతం నీటి కేటాయింపులున్నాయి. తెలంగాణలో ఉన్న ఆయకట్టు 62.5శాతం ఉన్నందున ప్రస్తుత కేటాయింపులు ఏమాత్రం సరిపోవని తెలంగాణ వాపోతున్నది. ఉమ్మడి ఏపీలో ట్రిబ్యునల్ కేటాయించిన 811 టిఎంసిలలో ఏపీకి 512.04 టిఎంసిలు, తెలంగాణకు 298.96 టిఎంసిల నీటిని మాత్రమే కేటాయించారు. పరివాహకం, ఆయకట్టును పరిగిణలోకి తీసుకొని రాష్ట్రానికి కేటాయింపులు పెరగాలన్నది తెలంగాణ ప్రధానమైన డిమాండ్.

**ఆ రెండు సెక్షన్లే తెలంగాణ వాదనకు ఆధారం..**

ఏపి విభజన చట్టంలోని సెక్షన్ 89, అంతర్రాష్ట్ర జలవివాదాల చట్టంలోని సెక్షన్ 3.... ఈ రెండు సెక్షన్లే ఇప్పుడు తెలంగాణ వాదనలకు మూలాధారం. విభజన సమయంలో తెలంగాణకు ప్రాజెక్టుల వారీగా కృష్ణా జలాల పున: పంపిణీ అంశాన్ని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ పరిశీలిస్తుందని సెక్షన్ 89లో స్పష్టంగా పేర్కొంది. (మిగతా 3లో..)



# కొత్త ట్రిబ్యునల్ ముందు పీటముడి

(మొదటిపేజీ తరువాయి)

అందుకే ఈ సెక్షన్ ను అడ్డం పెట్టుకొని కృష్ణా జలాల పంపిణీ మళ్లీ నాలుగు రాష్ట్రాలకు జరపాలంటూ మొదట బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ను తెలంగాణ ఆశ్రయించింది. అయితే విభజన చట్టం కేవలం ఏపీ, తెలంగాణలకే పరిమితమని, ఇందులో ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకు సంబంధం లేదని ట్రిబ్యునల్ తెలంగాణ పిటీషన్ ను త్రోసి పుచ్చింది. అంతేకాకుండా ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరపడం సాధ్యం కాదని కూడా తేల్చి చెప్పింది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులు, ఆయుకట్టును ప్రాదిపదికగా తీసుకొని నీటి కేటాయింపులు ఇప్పటికే జరిపినందున మళ్లీ ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు ఎలా సాధ్యమని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ప్రశ్నించింది. దీంతో ఇదే అంశంపై సుప్రీంకోర్టులో తెలంగాణ ఎస్ ఎల్పీని దాఖలు చేసింది. అక్కడా తెలంగాణ కు చుక్కెదురైంది.

ట్రిబ్యునల్ వాదననే సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో తెలంగాణ అంతర్రాష్ట జలవివాదాల చట్టంలోని సెక్షన్ 3ని తెరపైకి తీసుకొచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ సమయంలోనే తెలంగాణకు అన్యాయం జరిగిందని, బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులపై కూడా సమీక్ష నిర్వహించి, మళ్లీ నాలుగు రాష్ట్రాలకు నీటి కేటాయింపులు జరిపి తమ రాష్ట్రానికి న్యాయం జరిపేలా కేంద్రానికి ఆదేశాలను జారీచేయాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ రిట్ పిటీషన్ ను దాఖలు చేసింది. ఈ రిట్ పిటీషన్ నే తెలంగాణ ఇప్పడు ఉపసంహరించుకొంది. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుకు కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్ హామీ ఇచ్చినందునే తాము ఈ రిట్ పిటీషన్ ను ఉపసంహరించుకుంటున్నామని సుప్రీంకోర్టుకు తెలంగాణ చెప్పింది. అయితే ఒకవేళ కేంద్రం కొత్త ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించేలా తమకు అవకాశం కల్పించాలన్న షరతును తెలంగాణ విధించింది. ఈ షరతును ఏపీ, మహారాష్ట్ర, కర్నాటకలు వ్యతిరేకించాయి. రిట్ పిటీషన్ ను షరతులతో ఉపసంహరించుకోవడానికి వీలు లేదని, ఈ షరతు న్యాయసూత్రాలకే విరుద్దమన్నది ఈ రాష్ట్రాల వాదన. అందుకే ఈ రాష్ట్రాల అభ్యంతరాలను దాఖలు చేయుడానికి సుప్రీంకోర్టు అనుమతించింది.

**ఆంధ్రప్రదేశ్ వాదన ఇలా ఉంది..**

కృష్ణా నదీ పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువ ఉన్నందున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన 811 టిఎంసిల నీటిలో 50శాతం నీటిని తమకు కేటాయించాలన్నది తెలంగాణ ప్రధానమైన డిమాండ్. ఈ డిమాండ్ ను ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. నదీ పరీవాహక ప్రాంతం తమ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నందున తమకు నీటి వాటాలో సింహ భాగం దక్కాలన్న తెలంగాణా వాదనను ఏపీ ప్రభుత్వం కూడా అంగీకరించడం లేదు. నీటి కేటాయింపులకు నదీ పరీవాహక ప్రాంతం ప్రాధిపదిక కాదని అలా అయితే కృష్ణా నదీ పరీవాహక ప్రాంతం మహారాష్ట్ర, కర్నాటకలలో ఎక్కువగా ఉందని, ఆ లెక్కన ఆ రెండు రాష్ట్రాలు తమకే అధికభాగం నీటి కేటాయింపులు జరపాలని పట్టుపడితే మొదటికే మోసం వస్తుందన్నది ఏపీ ప్రభుత్వ వాదన. బచావత్ ట్రిబ్యునల్ నాటికి ఆయా రాష్ట్రాలు అప్పటి వరకూ వినియోగించుకుంటున్న నీటి జోలికి పోకుండా మిగిలిన జలాలనే మూడు రాష్ట్రాలకు పంపిణీ చేసింది. అప్పటికే జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్ ద్వారా అత్యధికంగా కృష్ణా జలాలను వినియోగించుకోవడం వల్ల ఉమ్మడి ఏపీకి అత్యధికంగా లబ్ధి చేకూరిందని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది.

అత్యధిక పరీవాహక ప్రాంతం ఉన్న మహారాష్ట్రకు సుమారు 500 టిఎంసిలు, కర్నాటకకు సుమారు 700 టిఎంసిలు మాత్రమే దక్కాయి. తెలంగాణ డిమాండ్ ను అంగీకరిస్తే మహారాష్ట్ర, కర్నాటకలు తమ రాష్ట్రాలలో పరీవాహక ప్రాంతం అధికంగా ఉన్నందున తమకు ఇంకా అధికంగా నీటి కేటాయింపులు జరపాలని పట్టుపట్టే ప్రమాదం లేకపోలేదని ఏపీ చెబుతోంది. అంతేకాకుండా కృష్ణా నదిపై జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్ లు మాత్రమే ఉన్నాయి. ఇందులో జూరాల ప్రాజెక్టు నీటి కేటాయింపుల్లో ఎలాంటి వివాదం లేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్ లు ఇరు రాష్ట్రాలకు మధ్యలో ఉన్నందున ఇందులో నీటి కేటాయింపులు ఎలా చేస్తారని ఏపి ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. ఇది అసాధ్యమని తెలిసినా తెలంగాణ ప్రజలను మభ్య పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకే కేసి ఆర్ ప్రయత్నమన్నది ఏపి ప్రభుత్వం ఆరోపణ. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును వ్యతిరేకిస్తూ తెలంగాణ సుప్రీంను ఆశ్రయించినప్పడు మొదట ఏపీ ప్రభుత్వం సమర్థించింది. కారణం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్నాటకలో ఆల్మట్టి ఎత్తును పెంచుకోవడానికి అనుమతించడవే. ఇప్పడు తెలంగాణ వాదనను ఏపీ వ్యతిరేకించడానికి కారణం ఉమ్మడి ఏపీకి కేటాయించిన జలాల్లో 50శాతం కేటాయించాలని తెలంగాణ పట్టుపట్టడమే.

**మహారాష్ట్ర, కర్నాటల వాదన ఇలా ఉంది..**

అయితే తెలంగాణ వాదనను ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకలు వ్యతిరేకించడానికి పెద్దగా కారణలేమీ లేవు. అయితే తెలంగాణ వాదనను సమర్థిస్తే నీటి కేటాయింపులు మరింత ఆలస్యం అవుతాయన్నదే ఈ రెండు రాష్ట్రాల ఆందోళన. అంతేకాకుండా ట్రిబ్యునల్ తెలంగాణ ఆయకట్టును పరిగణలోకి తీసుకుంటే తమ వాటా నీళ్లకు ఎక్కడ గండి పడుతోందన్న భయం కూడా ఆ రెండు రాష్ట్రాలకూ ఉంది. 2005లో ఏర్పడిన బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ సుదీర్ఘ విచారణ తరువాత 2011లో నీటి కేటాయింపులు చేసింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చి పదేళ్లు కావస్తున్నా కేంద్రం ఇంకా నోటిఫై చేయులేదు. నోటిఫై చేయుకపోతే ట్రిబ్యునల్ తీర్పు అమలులోకి రాదు. అంతవరకూ కర్నాటక ఆల్మట్టి ఎత్తు పెంచుకోవడానికి వీలు లేదు. ఇన్ని సమస్యల మధ్య మళ్లీ మొదటి నుంచి నాలుగు రాష్ట్రాలకు నీటి కేటాయింపులు జరపడం అనవసమన్నదే ఎగువ రాష్ట్రాల వాదన.

**ఎటూ తేల్చని కేంద్రం**

గత సంవత్సరం అక్టోబర్ 6వ తేదీన జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీ సందర్భంగా కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ కేంద్రం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలంగాణ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటీషన్ కారణంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపో తున్నామని తెలిపారు. తెలంగాణ రిట్ పిటీషన్ ను ఉపసంహరించుకుంటే న్యాయసలహా తీసుకొని కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటును పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. షెకావత్ హామీ మేరకే తెలంగాణ తన రిట్ పిటీషన్ ను ఉపసంహరించుకుంది. అయితే ఇక్కడే అసలు కథ మొదలైంది. షెకావత్ హామీ ఇచ్చినట్లుగా న్యాయశాఖ సలహా కోరారు. అయితే ఎగువ రాష్ట్రాల సమ్మతి లేకుండా కొత్త ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయడం కష్టమని న్యాయశాఖ తేల్చిచెప్పినట్లు సమాచారం.

పైగా ఇప్పటికే ట్రిబ్యునల్, సుప్రీంకోర్టులు కూడా నాలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పున: పంపిణీ కుదరదని తేల్చి చెప్పిన విషయాన్నీ జలశక్తి శాఖకు చెప్పింది. తెలంగాణ మరింత పట్టుపడితే ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ఏపీ, తెలంగాణల కు మాత్రమే కృష్ణా జలాల పున: పంపిణీ చేయాలని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు ఆదేశించవచ్చని కూడా న్యాయశాఖ స్పష్టం చేసినట్లు సమాచారం. ఇందుకు ఏపీ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తోంది. కర్నాటకలో బిజెపి అధికారంలో ఉన్నందున ఆ రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్రం నడుచుకోకపోవచ్చు. మహారాష్ట్రలోనూ బిజెపి ప్రధాన ప్రతిపక్షం. మహారాష్ట్ర బిజెపి కూడా కృష్ణా జలాల పున:పంపిణీని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# హక్కులను హరిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

దీంట్లో స్టేట్ గవర్నమెంట్ బడ్జెట్ ఉంటది. ఫైనాన్స్ కమిషన్ కేటాయింపులు కూడా ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పదేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ. 12,173 కోట్లు మాత్రమే. కానీ ఈ ఏడేండ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 58,303 కోట్లు అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో మంచి వికాసం జరుగుతుంది. ప్రగతి కనబడుతోంది. ఇప్పుడిప్పుడే మంచి అభివృద్ధిలో పయనిస్తున్నాం. అన్ని శాఖలు అద్భుతంగా పని చేస్తున్నాయి. చక్కటి ఫలితాలు వస్తున్నాయి. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలను పక్కాగా అమలు చేస్తున్నాం అని సీఎం తెలిపారు.

# హైకోర్టుకు ఏడుగురు న్యాయమూర్తుల నియామకానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టు జడ్జీల సంఖ్యను సీజేఐ ఎన్వీ రమణ పెంచారు. వెనువెంటనే ఖాళీల భర్తీకి సీజేఐ ఎన్వీ రమణ చర్యలు చేపట్టారు. తెలంగాణ హైకోర్టుకు న్యాయమూర్తులుగా కొలీజియం సిఫారసు చేసిన వారిలో పి.సుశీల, సి.సుమలత, డా. జి.రాధారాణి, ఎం.లక్ష్మణ్, ఎన్. తుకారామ్‌జీ, ఎ.వెంకటేశ్వర రెడ్డి, పి. మాధవీదేవి ఉన్నారు.

# తీన్మార్ మల్లన్న కేసులు.. హైకోర్టు ఆశ్చర్యం..

హైదరాబాద్, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: క్యూ న్యూస్ యూట్యూబ్ ఛానల్ అధినేత, జర్నలిస్టు చింతపండు నవీన్‌కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై ఒకే తరహా అభియోగాలున్నా వేర్వేరుగా అనేక కేసులు నమోదు చేయడాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుబట్టింది. ఓ వ్యక్తిపై ఒకే విధమైన అభియోగాలు ఉన్నప్పుడు ఒక కేసులో దర్యాప్తు చేపట్టి.. మిగిలిన కేసులను స్టేట్‌మెంట్‌గా పరిగణించి మూసివేయాలని స్పష్టం చేసింది. తీన్మార్ మల్లన్న విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరును న్యాయస్థానం తప్పుబట్టింది. ఈ కేసుల విచారణను డీజీపీ స్వయంగా పర్యవేక్షించాలంటూ న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ఆదేశాలిచ్చారు.తీన్మార్ మల్లన్నను అరెస్టు చేయాలనుకున్నా, పీటీ వారెంట్ కింద అరెస్టు చూపించాలనుకున్నా డీకే బసు కేసులో సుప్రీంకోర్టు నిబంధనలను తప్పక పాటించాలని హైకోర్టు సూచించింది. నవీన్ కుమార్‌పై నమోదైన 35 కేసుల్లో 22 హైదరాబాద్‌లోనివి కాగా... 13 కేసులు ఇతర ప్రాంతాలకు చెందినవని, ఈ కేసుల్లో పీటీ వారెంట్, వారెంట్ జారీ అయిన సమాచారాన్ని నవీన్‌కుమార్‌కు లేదా ఆయన భార్య మత్తమ్మకు వారంలో తెలియజేయాలని ఆదేశించింది. ఆయనపై నమోదుచేసిన కేసుల్లో ఏడేళ్లకు మించి శిక్షపడే నేరాల్లేవని, ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు అర్నేష్‌కుమార్ కేసులో ఇచ్చిన తీర్పు మేరకు నేర విచారణ చట్టం సెక్షన్ 41?ఎ కింద దర్యాప్తు అధికారులు నోటీసులు జారీచేయాలని స్పష్టం చేసింది.తీన్మార్ మల్లన్నపై పోలీసులు ప్రతీకారం తీర్చుకునే తరహాలో వ్యవహరించరాదని హైకోర్టు స్పష్టం చేసింది. మల్లన్న, ఆయన భార్యను విచారణ పేరుతో వేధింపులకు గురి చేయరాదని ఆదేశించింది. ఆయనపై కేసుల నమోదుకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తు చేపట్టేలా రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలను డీజీపీ ఆదేశించాలని హైకోర్టు పేర్కొంది.


# హైదరాబాద్ లో హనీ ట్రాప్



హైదరాబాద్, అక్టోబరు 7,:టీవల కాలంలో హనీట్రాప్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మత్తెక్కించే మాటలతో వలపు వలేస్తున్న కి'లేడీ'లు యువకులను నిండా ముంచేస్తున్నారు. బాధితులు తేరుకునేసరికే ఖాతా మొత్తం ఖాళీ అయిపోతోంది. అయితే పరువు పోతుందని కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. కొందరు ధైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేస్తుండటంతో అక్కడక్కడా ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో ఇలాంటి ఘటనే వెలుగుచూసింది. సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో బావామరదళ్లు ఓ వ్యక్తిని నిండా ముంచేశారు. వలపు వల విసిరిన యువతి.. బావ, ప్రియుడి సాయంతో బాధితుడి నుంచి ఏకంగా రూ. 1.20కోట్లు నొక్కేసింది.వెళ్తే... హైదరాబాద్ అంబర్‌పేటకు చెందిన ఓ యువతి గత డిసెంబర్‌లో ఓ నంబర్‌కు ఫోన్ చేయగా గుంటూరుకు చెందిన యువకుడికి కాల్ వెళ్లింది. అది రాంగ్ కాల్ అని అతడు చెప్పి పెట్టేయగా మళ్లీ ఫోన్ చేసి మాటలు కలిపింది. తన పేరు అర్చన అని చెప్పి తరుచూ ఫోన్లో మాట్లాడటంతో పాటు ఛాటింగ్ చేస్తుండేది. బాగా పరిచయం పెరిగిన తర్వాత ఓ రోజు తనకు అవసరమని చెప్పి అతడి నుంచి వెయ్యి రూపాయలు తీసుకుంది. మళ్లీ కొద్దిరోజులకే ఆ డబ్బు తిరిగిచ్చేయడంతో ఆమెపై ఆ యువకుడికి నమ్మకం కుదిరింది. అప్పటి నుంచి ఏదొక అవసరం చెప్పి అతడి నుంచి నగదు తీసుకునేది. మధ్యమధ్యలో ఆమె బావ, ఆమె ప్రియుడు కూడా గుంటూరు యువకుడికి ఫోన్ చేసి అర్చనకు ఆరోగ్యం బాగోలేదని, ట్రీట్‌మెంట్‌కు డబ్బులు కావాలని అడిగేవారు.ఇలా గతేడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు అతడి నుంచి ఏకంగా రూ. 1.20కోట్లు దోచేశారు. తాను ఇచ్చిన డబ్బును తిరిగివ్వాలని బాధితుడు అడిగితే వారు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడటం మొదటుపెట్టారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు తాజాగా హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువతితో పాటు ఆమె బావ, ప్రియుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఫోన్, ఆన్‌లైన్ ద్వారా పరిచయమయ్యే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండకపోతే ఇలాంటి అనర్థాలే వస్తాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# హుజూరాబాద్ లో మాటల మంటలు

కరీంనగర్, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:మంత్రిగా ఉండి ఏమీ చేయలేని వారు.. రేపు గెలిస్తే ఏమీ అభివృద్ధి చేస్తారు అని ఈటల రాజేందర్‌ను ప్రశ్నించారు మంత్రి హరీష్ రావు. తమ్ముడిలా చూసుకున్న కేసీఆర్‌ను.. సంస్కారం లేకుండా ఇష్టమెచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. పేదలంటే ఎంతో నిర్లక్ష్యం చూపే రాజేందర్.. నమ్మకద్రోహి అన్నారు. అన్ని కులాల వారికీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీఆర్ఎస్ దేనని.. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాది కేసీఆరే అని అన్నారు మంత్రి హరీష్ రావు. ప్రజా సంక్షేమ ఫలాలు అందాలంటే టీఆర్ఎస్ పార్టీకి ఓటేసి.. గెల్లు శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారం జోరందుకుంది. ఈక్రమంలో కమలాపూర్ మండలం గూడూరులో నిర్వహించిన ధూం ధామ్ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మల ఆటలతో.. ఆడి పాడిన గూడూరు అక్కా చెల్లెళ్లు హరీష్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఎన్నికలువస్తే ఏ పార్టీ గెలిస్తే లాభం.. కమలాపూర్, గూడూరు అభివృద్ధి చెందాలంటే ఒక్కసారి ఆలోచించాలన్నారు హరీష్ రావు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఉనికిలో లేదని, ఉన్నది రెండే పార్టీలు, ఒకటి టీఆర్ఎస్, రెండు బీజేపీ మాత్రమే అన్నారు. ఈటల రాజేందర్ ఓటేయండి.. అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారన్న మంత్రి.. గెలిస్తే ఎం చేస్తారో చెప్పి ఓటు అడగాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఆడపిల్ల పెళ్లికి లక్ష 116 రూపాయల కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేస్తుందా అని ప్రశ్నించారు. ఎకరానికి రైతు బంధు కింద అన్నదాతలకు పది వేల రూపాయలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. కరోనా కష్టకాలంలోనూ అన్నదాతలకు రూ. 7,500 కోట్లు రైతు బంధు కింద ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో రైతు అప్పులు పాలయి ఆత్మహత్య చేసుకుంటే ఒక్క రూపాయి ఇవ్వలేదు. కానీ సీఎం కేసీఆర్ రైతు ఏ కారణంతో చనిపోయినా ఐదు లక్షల రూపాయల రైతు బీమా ఇస్తున్నారని మంత్రి హరీష్ రావు గుర్తు చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం అన్న హరీష్ రావు.. నల్ల చట్టాలయిన వ్యవసాయ చట్టాలను తెచ్చింది బీజేపీ ప్రభుత్వమన్నారు. సాగు చట్టాలను రద్దు చేయాలని ఉత్తర ప్రదేశ్ లో రోడ్డు మీద రైతులు ధర్నాలు చేస్తుంటే కార్లతో తొక్కించి చంపించింది బీజేపీ ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు బంధు, రైతు బీమా ఇచ్చిన టీఆర్ఎస్ ను గెలిపించాలని మంత్రి హరీష్ రావు పిలుపునిచ్చారు.ధరలు పెంచడం తప్ప బీజేపీ పేద ప్రజలకు చేసిందేమి లేదన్నారు. మాయమాటలు చెబుతున్నారు ఈటల రాజేందర్, తాను బురద అంటించుకుని అందరికీ అంటించే ప్రయత్నం చేస్తున్నారు. మనకు న్యాయం జరగాలంటే పేదలను పట్టించుకునే కేసీఆర్ ను గెలిపించాలన్నారు. రాబోయే రోజుల్లో అక్కా చెల్లెళ్లు అభయ హస్తం కోసం డబ్బులు కట్టారు. వాటిని వడ్డీతో సహా వాపస్ ఇస్తామన్నారు. రెండు వేల పదహారు రూపాయల పెన్షన్ కూడా ఇస్తామన్నారు మంత్రి హరీష్ రావు.





ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 08,అక్టోబరు 2021

# రంగాలవారీగా నగదీకరణ

ఇప్పుడు నగదీకరణ ప్రతిపాదనలను రంగాలవారీగా క్లుప్తంగా పరిశీలిద్దాం. 26 వేల కిలోమీటర్ల నాలుగు లైన్ల రోడ్లను లీజుకిస్తున్నారు. ఆంధ్రాలో విజయవాడ – చిలకలూరిపేట, తెలంగాణలో హైదరాబాద్ – బెంగళూరు, కడ్తల్ – ఆర్మూర్, అడ్లూరు – ఎల్లారెడ్డి, చేగుంట – బోయినపల్లి రోడ్లు లీజుకిస్తున్న వాటిలో ఉన్నాయి. లీజుకు తీసుకున్న వారు ఎన్ని టోల్‌గేట్లు అయినా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎంతైనా రుసుం వసూలు చేసుకోవచ్చు. దానిపై ప్రభుత్వానికి ఎటువంటి అదుపు ఉండదు. రోడ్లన్నీ ప్రజలవని మనం అనుకుంటాం. కాని ఇపుడు ప్రజల ఆస్థిని ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా లాభం చేసుకోవటానికి ప్రైవేటు వారికి ఇస్తున్నారు. 29 వేల కిలోమీటర్ల విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్లను ప్రైవేటీకరిస్తున్నారు. కేంద్రం తీసుకుంటున్న ఈ చర్యలతో విద్యుత్ ప్రైవేటీకరణ సంపూర్ణమౌతుంది. ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయి. చెల్లించలేని వారు విద్యుత్‌కు దూరమై పాతకాలంలో వలె దీపాలు పెట్టుకొని, పొద్దుగూకగానే పడుకొనే పరిస్థితి వస్తుంది. 600 మెగావాట్ల సామర్థ్యం గల జల విద్యుదుత్పత్తి కేంద్రాలను కూడా ప్రైవేటీకరణ చేస్తామంటున్నారు. జల విద్యుత్ ఉత్పత్తికి ఖర్చేమీ ఉండదు. కాబట్టి ఆ కేంద్రాలను ప్రైవేటు వారికిస్తే వారికి విపరీతమైన లాభాలస్తాయి. కాని మన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలన్నీ వ్యవసాయంతో ముడిపడి వున్నాయి. జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ప్రైవేటు వారి చేతిలోకి వెళితే వ్యవసాయ అవసరాలను పరిగణన లోకి తీసుకోకుండా, తమ లాభాల కోసం జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి నీటిని కిందికి వదులుతారు. సాగర్, పులిచింతల నిండుగా ఉన్నపుడు శ్రీశైలంలో జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, నీటిని కిందికి వదిలితే నీరంతా సముద్రం పాలవటమే కదా! ఆ విధంగానే సాగర్‌లో కూడా చేస్తే జలాశయాలు ఖాళీ అవుతాయి. ఉదాహరణకు సాగర్, శ్రీశైలం ఖాళీ అయిన తర్వాత వ్యవసాయ అవసరాలకు నీరు లేకుండా పోతుంది. ఆ విధంగా ఇది కేవలం విద్యుత్ సమస్య మాత్రమే కాకుండా వ్యవసాయం, రైతాంగ సమస్య కూడా అవుతుంది. పెట్రోలియం ఉత్పత్తులను రవాణా చేసే 3,930 కి.మీ పైప్‌లైన్‌లను, 8,154 కి.మీ సహజవాయు పైప్‌లైన్లను లీజుకు ఇస్తున్నారు. ఆంధ్ర లోని ఐదు వందల కిలో మీటర్ల పైప్‌లైన్లు కూడా దీనిలో ఉన్నాయి. వీటిలో నుండి పెట్రోలు, గ్యాస్‌ను తీసుకెళితే ప్రైవేటు వారికి ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్ తదితరాల ధరలు విపరీతంగా పెరిగాయి. దీనితో మరింతగా పెరుగుతాయి. 400 రైల్వేస్టేషన్లను ప్రైవేటీకరిస్తున్నారు. 90 పాసింజరు రైళ్ళు, 265 గూడ్స్‌షెడ్లు ప్రైవేటువారికి ఇవ్వబోతున్నారు. ప్రతి పట్టణంలోనూ రైల్వే కాలనీలను గుర్తించి, డెవలప్‌మెంట్ పేరుతో వాటిని తీసుకొని, ఉద్యోగులను అక్కడ నుండి పంపివేస్తారు. రైల్వే స్టేడియంలను ప్రైవేటువారికి ఇస్తారు. వారికిచ్చిన తర్వాత రైల్వే ఉద్యోగులతో పాటు సాధారణ పౌరులకు కూడా డబ్బు ఇస్తేనే ప్రవేశం ఉండవచ్చు. లేదా వాటిని మాల్స్‌గా తయారు చేయవచ్చు. దురంతో, శతాబ్ది, రాజధాని లాంటి బాగా లాభాలచ్చే 90 రైళ్ళను ప్రైవేటీకరిస్తున్నారు. లాభాలచ్చేవన్నీ ప్రైవేటు వారికి వెళ్ళిన తర్వాత నష్టాలచ్చేవి ప్రభుత్వం వద్ద మిగులుతాయి. కాబట్టి క్రాస్ సబ్సిడీ ఇవ్వగలిగిన శక్తి రైల్వేలకు ఉండదు. మూడు లక్షల కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను 14,917 టెలికాం టవర్లను లీజుకు ఇవ్వబోతున్నారు. జియో వారు వాటిని తీసుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. 25 విమానాశ్రయాలను, ఇందులో ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి, విజయవాడ, తిరుపతిలను ప్రైవేటువారికి ఇవ్వబోతున్నారు. నాలుగు వేల టవర్లను కూడా లీజుకు ఇవ్వబోతున్నారు. 9 పెద్ద ఓడరేవులలో 31 బెర్తులను, అందులో విశాఖ పోర్టులో తొమ్మిది బెర్తులను లీజుకు ఇవ్వబోతున్నారు. తర్వాత 2 కోట్ల 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన ఎఫ్‌సిఐ, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ల గోడౌన్లను ప్రైవేటీకరిస్తున్నారు. గోడౌన్లు ప్రైవేటు పరమైతే ప్రభుత్వం ఆహారధాన్యాలను సేకరించటం ఉండదు. ప్రభుత్వం వద్ద ఆహారధాన్యాలు ఉండవు కాబట్టి ప్రజలకు తక్కువ ధరలకు అందించటం ఉండదు. ఒకవేళ ప్రజలకు అందించాల్సి వస్తే ప్రభుత్వం పెట్టుబడిదారుల నుండి కొనుగోలు చేసి, పంపిణి చేస్తుంది. అపుడు ప్రజలకు పంపిణి చేసినట్లూ ఉంటుంది. పెట్టుబడిదారులకు లాభాలూ వస్తాయి. ఇపుడు ప్రజలకు పంపిణీ అవుతున్నా, పెట్టుబడిదారులకు లాభాలు రావటం లేదు. ఈ గోడౌన్లన్నింటినీ తీసుకోవటానికి అదాని వంటివారు సిద్ధంగా ఉన్నారు. వారు వ్యవసాయ రంగం, వ్యవసాయ మార్కెట్ల లోకి ప్రవేశించాలనుకుంటున్నారు. గోడౌన్లు నిర్మించే శ్రమ లేకుండా ఇవన్నీ వారి చేతిలోకి వెళ్ళిపోతాయి. వీటిలో పనిచేస్తున్న హమాలీలు, రైల్వేలలో పనిచేస్తున్న ఉద్యోగుల ఉపాధికి ప్రమాదం వస్తుంది. త్వరలో జాతీయ భూ నగదీకరణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల వద్దవున్న ఖాళీ భూమిని ఈ కార్పొరేషన్ తీసుకుంటుంది. ఈ భూమిని రియల్ ఎస్టేట్ ఇతర అవసరాలకు ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు అమ్ముతుంది లేదా లీజుకిస్తుంది. ఈ సంస్థ సేవలను కేంద్రమే కాకుండా రాష్ట్రాలు కూడా వినియోగించుకోవచ్చు. టెలికాం కంపెనీలు, హెచ్.ఎం.టిల వద్ద వున్న 2,000 ఎకరాల భూమితో ఈ కార్పొరేషన్ పని ప్రారంభమయ్యే అవకాశం వుంది. నగదీకరణ కార్యక్రమాన్ని కేంద్ర స్థాయికే పరిమితం చెయ్యాలని మోడీ ప్రభుత్వం అనుకోవడం లేదు. తమతమ రాష్ట్రాలలో నగదీకరణ చేపట్టమని రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చింది. ఇందుకోసం రాష్ట్ర స్థాయి నోడల్ ఆఫీసర్లను నియమించాలని కోరింది. ఇప్పటికే రాష్ట్రాల నోడల్ ఆఫీసర్లకు నీతి ఆయోగ్ వారు 'నగదీకరణ'పై ఒక కార్యశాలను కూడా నిర్వహించారు. రాష్ట్ర స్థాయితో ఆగకుండా, పంచాయితీ స్థాయిలో వనరుల నగదీకరణను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం గ్రామ సభల సంవత్సర పని క్యాలెండర్ వివరిస్తూ ఒక సూచన పత్రాన్ని పంపింది. ఆందులో గ్రామ స్థాయిలో పంచాయితీ ఆధీనంలో వున్న ఆస్తులను నగదీకరించు కోవడానికి పూనుకోవాలని కోరింది. పైన వివరించిన అంశాలను గమనిస్తే బి.జె.పి ప్రభుత్వం ప్రైవేటీకరణ, నగదీకరణ పేరుతో దేశంలో అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పెట్టుబడి వశం చేయడానికి సాధ్యమైనంత వేగంగా అన్ని రంగాలలో ప్రభుత్వ పాత్రను ఉపసంహరించడానికి పూనుకున్నదని విదితం అవుతున్నది. నగదీకరణ పర్యవసానాలుఇవన్నీ ప్రైవేటు వారికి ఇచ్చిన తర్వాత ఏం జరుగుతుంది? మొదటిది ధరలు విపరీతంగా పెరుగుతాయి. ప్రైవేటు వారు లాభం కోసం లీజుకు తీసుకున్నారు కాబట్టి యూజర్ ఛార్జీలు వేస్తారు. అందువలన ధరలు పెరుగుతాయి. రెండవది వీటిలో లక్షలాది మంది ఉద్యోగులు ఉన్నారు. ప్రైవేటు వారు ఉద్యోగులను ఉంచుతారని గ్యారంటీ లేదు. పది మందికి ఉద్యోగాలు పోతే ఇరవై మందికి కొత్తగా ఉద్యోగాలు వస్తాయని కేంద్రమంత్రి చెబుతున్నాడు. అంటే ఉద్యోగులను ప్రైవేటు వారు ఉంచరని స్పష్టమౌతున్నది. మూడవది ఇప్పటి వరకు ఇవన్నీ ప్రభుత్వ రంగంలో ఉన్నాయి కాబట్టి ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రిజర్వేషన్లు అమలు జరిగాయి. ప్రైవేటు వారి చేతిలోకి పోతే రిజర్వేషన్లు ఉండవు. పర్మినెంటు ఉద్యోగాలు ఉండవు. అన్నీ కాంట్రాక్టు ఉద్యోగాలే ఉంటాయి. ఈ అమ్మకం ద్వారా ఎవరు లబ్ధి పొందుతారు? సాధారణ పౌరులు, మనలాంటి వారు వీటిని లీజుకు తీసుకోవటం, కొనటం చేయగలరా? కార్పొరేట్ సంస్థలు మాత్రమే వీటిని కొనగలవు. వీటిని కొనుగోలు చేసిన తర్వాత ప్రతి రంగంలోనూ కొద్ది మంది గుత్తాధిపత్యం సాధించటానికి అవకాశం ఏర్పడుతుంది. టెలికాం రంగంలో జియో, ఎయిర్ టెల్ ఉన్నాయి. పోర్టులు అదాని తీసుకొంటున్నాడు. విమానాలు టాటాలు తీసుకోవచ్చు. ప్రైవేటైజేషన్, మానిటైజేషన్ తదితర కార్యక్రమాలతో సంవత్సరాల తరబడి ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ రంగాన్ని నాలుగు సంవత్సరాలలో మాయం చేస్తున్నారు. మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని తెచ్చారు. 370 అధికరణాన్ని రద్దుచేశారు. రాష్ట్రాల హక్కులను నాశనం చేస్తున్నారు. ఇటువంటి విధానాలను అనుసరిస్తున్నపుడు ప్రజలు చూస్తూ ఊరుకోరు. పోరాటాలలోకి వస్తారు. రైతులు పోరాటాలు చేస్తున్నారు. కార్మికులు పోరాటాలు చేస్తున్నారు. ఉద్యోగులు సమ్మె చేశారు. వీటిని అణచివేయటానికి తీవ్రమైన నిర్బంధాన్ని పాలకులు అమలు చేస్తున్నారు. మరీ వ్యతిరేకిస్తున్నవారిని దేశద్రోహి అని ముద్ర వేస్తున్నారు. గతంలో ఎమర్జెన్సీ అని ప్రకటించి నిర్బంధాన్ని ప్రయోగించారు. ఈనాడు ప్రకటించకుండానే ఎమర్జెన్సీకి మించిన నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఎందుకు ఇదంతా చేస్తున్నారు? ప్రైవేటీకరణ, నగదీకరణల ద్వారా సంపదలను పెట్టుబడిదారులకు అప్పగించాలంటే ప్రజలు ప్రశ్నించకుండా ఉండాలి. ప్రశ్నించే వారిని జైళ్ళలో నిర్బంధించాలి. జైళ్ళలో ఉండటం, బతికి వుండటం కూడా ప్రమాదం అనుకుంటే పైకి పంపాలి. పన్సారేను, మరికొందరిని అలాగే హత్యలు చేశారు. అందుకే ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం కూడా సాగాలి.

# కనిపించని అదుపులో మీడియా!




లఖింపూర్ ఖేరీ ఘటన భారతీయ ప్రధానస్రవంతి మీడియా విశ్వసనీయతకు మరో తీరని విఘాతం. రైతుల ఉద్యమం మీడియా విశ్వసనీయతను బలహీనపరిచిందనడంలో సందేహం లేదు. ఖేరి ఘటనే అందుకొక సహేతుకమైన నిదర్శనం. ఆ భయంకర ఘటనపై ప్రతిస్పందించడంలో ప్రధాన స్రవంతి మీడియా చాలా సమయాన్ని వృథా చేసింది. ఆ సంఘటన, స్థానిక మీడియా ప్రతినిధుల సాక్షిగా సాయంత్రం మూడు గంటలకు జరిగింది. కొద్ది నిమిషాలలోనే వార్తలు రావడం ప్రారంభమయింది. ఘటన జరిగిన అరగంటకే, అంటే 3.30 గంటలకే సంయుక్త్ కిసాన్ మోర్చా (ఎన్‌కెఎమ్) మీడియాను అప్రమత్తం చేసింది. దానికి కారకుడు ఎవరో కూడా గుర్తించింది. అయినప్పటికీ ఎఎన్ఐ వార్త సాయంత్రం 5 గంటలకు గానీ రాలేదు! అప్పటికే అధికారపక్షం వారు తమ సొంత కథనాలను ప్రచారంలోకి తెచ్చారు. పైగా ఈ నేర ఘటనపై నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు ముంబైలో ఒక విహారనౌకలో ప్రముఖ నటుడి కుమారుడు మాదకద్రవ్యాలతో పట్టుబడిన ఉదంతానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. మరుసటి రోజు అన్ని పత్రికలు రైతులనే తప్పుపట్టాయి. టీవీ ఛానెల్స్ కూడా ఇదే పాట పాడాయి. అయితే ఈ కథనాలతో విభేదించిన వారూ ఉన్నారు. ఇంటర్నెట్ పోర్టల్స్, సామాజిక మాధ్యమాలలో ఈ భిన్నాభిప్రాయాలు బాగా వ్యక్తమయ్యాయి. ప్రధానస్రవంతిలోని కొన్ని పత్రికలు, ఛానెల్స్ ఖేరీ ఘటనపై వార్తలను నిష్పాక్షికంగా నివేదించక పోలేదు. అయినప్పటికీ ప్రధానస్రవంతి మీడియా విశ్వసనీయతకు తీవ్ర దెబ్బ తగిలింది. కోల్పోయిన ప్రతిష్ఠను పునరుద్ధరించుకునేందుకు చాలా కాలం పడుతుంది. భారత్ ప్రజాస్వామ్య దేశమని చెప్పుకుంటున్నాం. మీడియా చాలావరకు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో స్వతంత్రంగా ఉందని, సెన్సార్‌షిప్ లేదని కూడా చెప్పుకుంటున్నాం. మరి లఖింపూర్ ఖేరీ ఘటన విషయంలో మీడియా అలా ఎందుకు వ్యవహరించింది? నేనేమీ మీడియా సైద్ధాంతికవేత్తను కాను. మీడియా 'సమ్మతికి రూపకల్పన చేస్తుంది' అన్న సిద్ధాంతంలో సత్యం ఉందని నేను భావిస్తున్నాను. అయితే అలాంటి సాధారణ సిద్ధాంతాలు వర్తమాన భారతదేశంలో మీడియా వాస్తవంగా ఎలా నియంత్రించబడుతుందనే విషయాన్ని కచ్చితంగా చెప్పలేవు అన్నదే నా నిశ్చిత అభిప్రాయం. అధికారిక సెన్సార్‌షిప్ లేకుండానే ప్రభుత్వం, అధికారపక్షం, వాటి మద్దతువర్గాలు నాలుగు విధాలుగా మీడియా కథనాలను నియంత్రిస్తున్నాయి లేదా ప్రభావితం చేస్తున్నాయి. అవి: డీలర్ షిప్, పార్టిసన్‌షిప్, రిలేషన్‌షిప్, '%ూవఅంశీతీ-ంష్ట్రఅజూ%'. ఈ కొత్త సమాచార నియంత్రణ అసాంప్రదాయకమైనది (ఫోన్ కాల్స్, సమావేశాలు, అలిఖిత ఆదేశాలు). కనుక అది అగోచరం. అది అనేక దిశల (ప్రభుత్వం, అధికార పక్షం, వాటి కార్పొరేట్ మిత్రులు) నుంచి వస్తుంది. తత్కారణంగా అది సర్వత్రా వ్యాప్తిలో ఉంటుంది. మీడియాపై వివిధ స్థాయిల (యజమాని, ఎడిటర్, విలేఖరి, స్ట్రింగర్)లో దాడిచేస్తుంది. కనుక ఈ కొత్త నియంత్రణ మరింత ప్రభావశీలమైనది. సెన్సార్‌షిప్ కంటే ఘోరమైనది. మీడియా సంస్థల వ్యాపార వ్యవహారాలను కట్టడి చేయడమే డీలర్‌షిప్ నియంత్రణ విధానం. వాణిజ్య ప్రకటనలు, మీడియాయేతర వ్యాపారాల్లో యజమానుల ప్రయోజనాలను కాపాడడం మొదలైన వాటితో మీడియాను నియంత్రించడం జరుగుతోంది. వీటికి లొంగిరాని పక్షంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయపు పన్ను దాడులు, ప్రసారాలకు పలువిధాల ఆటంకం కలిగించడం మొదలైనవి జరుగుతాయి. అంతిమంగా నిరాధార ఆరోపణలతో అరెస్ట్ చేయడమూ జరగవచ్చు. దైనిక్ భాస్కర్, ది క్వింట్, న్యూస్ క్లిక్‌కు జరిగినవే ఇందుకు తార్కాణాలు. అనుకూలురకు బహుమానాలు, వ్యతిరేకులను నానావిధాలుగా వేధింపులకు గురిచేసే పద్ధతి నరేంద్ర మోదీ ప్రభుత్వంతోనే ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనూ అనేక ఉదాహరణలు కన్పిస్తాయి. ఇది, కేవలం కాంగ్రెస్, బీజేపీలకు మాత్రమే పరిమితం కాలేదు బిహార్‌లో జనతాదళ్ (యునైటెడ్) ప్రభుత్వం, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కూడా అందుకు భిన్నంగా వ్యవహరించడం లేదని తెలుస్తోంది. పార్టిసన్ షిప్ (పక్షపాతం) సైద్ధాంతికమైనది. దీని గురించి కొత్తగా చెప్పవలసిందేమీ లేదు. వామపక్ష–లౌకిక–ఉదారవాద విధానాల వైపు మొగ్గే పాత్రికేయులు ఉన్నారు. అలాగే మిత వాద విధానాలను అభిమానించే జర్నలిస్టులూ ఉన్నారు. మీడియా సంస్థల్లో బీజేపీ సానుభూతిపరుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఎంతైనా ఉంది. తమకు అనుకూలంగా ఉన్న పాత్రికేయుల ఉన్నతికి ప్రభుత్వం, అధికారపక్షం వారు ఒక పద్ధతి ప్రపకారం పని చేయడం కద్దు, చేస్తున్నాయి కూడా. ఈ కారణంగా పలువురు పాత్రికేయులు ఊసరవెల్లులు అవుతున్నారు. తమ సైద్ధాంతిక విధేయతలను మార్చుకుంటున్నారు. ఫలితంగా మీడియా కాషాయీకరణ అంతకంతకూ పెరిగిపోతోంది. అంతేకాకుండా పాత్రికేయ విలువలూ పతనమవుతున్నాయి. మీడియా మద్దతును గెలుచుకునేందుకు అనుసరించే పద్ధతులే రిలేషన్‌షిప్ నియంత్రణకు వస్తాయి. ఇవి మీడియా చరిత్రలో మొదటి నుంచీ ఉన్నాయి. ఈ విధానంలో ప్రతి మీడియా సంస్థ ఎడిటర్, రిపోర్టర్లు, కాలమిస్ట్స్, చివరకు స్ట్రింగర్లు కూడా ప్రభుత్వ నిశిత పరిశీలనలో ఉంటారు. ఈ అనది, కారిక పరిశీలనకు అనుగుణంగానే ప్రైవేట్ మీడియా సంస్థల్లో నియామకాలు, పదోన్నతులు లేదా తొలగించడం మొదలైనవి జరుగుతుంటాయి. ఎవరైనా ధైర్యంగా నిజాలను వెల్లడిస్తే వారిపై సామాజిక మాధ్యమాలలో పోకిరీ దాడులు జరుగుతాయి. ఈ ధోరణులు మీడియా పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అన్నిటికంటే ప్రచ్ఛన్నమైనది %ూవఅంశీతీ-ంష్ట్రఅజూ% (సంవేదకం) ఇది సెన్సార్ షిప్ (పూర్వ పరిశీలనతో ప్రచురణకు అనుమతించడం)కు వ్యతిరిక్తమైనది. మీడియా పరిశ్రమలో సంచితమైన భయ విహ్వల వాతావరణం పాత్రికేయులలో ఒక అంతర్గత సంవేదకాన్ని నెలకొల్పుతోంది. ఆ సంవేదకం ఆలోచనలను నియంత్రించే చిప్. పాత్రికేయులు తమ విధి నిర్వహణలో అగోచర హద్దును దాటినప్పుడల్లా అది వారిని అప్రమత్తం చేస్తుంది. ఇలా రాస్తే నేను చిక్కుల్లో పడతానా? అనవసర తలనొప్పిని ఎదుర్కోవలసి వస్తుందా? రాసిన విధంగా కాకుండా మరో విధంగా రాయడం శ్రేయస్కరమా? పక్షపాత వైఖరితో రాస్తూనే పక్షపాతరహితంగా ఉన్నట్టు కన్పించడం ఎలా? ఇటువంటి ఆత్మసంశయాలు మన అత్యుత్తమ పాత్రికేయులు, రచయితలను కూడా పాలకులకు లొంగిపోయేలా చేస్తున్నాయి. సాధారణ రైతులకు గానీ, రైతు ఉద్యమ క్రియాశీలురకు గానీ ఈ వాస్తవాలేవీ తెలియవు. మీడియా అంతిమంగా ఏం చెబుతుందన్నదే వారికి ముఖ్యం. మరి తమ ఉద్యమానికి సంబంధించి గానీ, ఇంకా ఇతర వ్యవహారాలకు సంబంధించి గానీ మీడియా వ్యవహరిస్తున్న తీరును వారు మెచ్చలేకున్నారు. చాలా పత్రికలు, ఛానెల్స్ ప్రభుత్వ వైఖరినే సమర్థిస్తున్నాయన్నదే గ్రామీణ భారతంలోని రైతుల, ఇతర సామాజికవర్గాల అభిప్రాయంగా ఉంది. రైతుల ఉద్యమం విషయంలో పట్టణ మధ్యతరగతి ప్రజలు ఇటువంటి అభిప్రాయానికి వచ్చి ఉంటారని చెప్పలేము. అయితే కొవిడ్ రెండో దఫా విజృంభణ సందర్భం లో వారు అటువంటి అభిప్రాయా నికే వచ్చారు. ప్రతి రంగానికీ ఇటువంటి అభిప్రాయం పరివ్యాప్తమవుతోంది. మొత్తం మీడియాలో త్వరలోనే ఇది ఒక సంక్షోభంగా పరిణమించవచ్చు. జనమాధ్యమాలు, ప్రజాభిప్రాయాన్ని ప్రతిబిం బించడం లేదు. అవి రెండూ వేరవడం, రెండిటి మధ్య పొంతన లేకపోవడం ప్రజాస్వామ్యానికి క్షేమకరం కాదు.

# షాకిస్తున్న సర్వేలు..!

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వేల గురించి చెబుతుంటారు. ఆయనకు ఎన్నికల సమయంలో సర్వేలు చేయించడం అలవాటు. నాగార్జునసాగర్ ఉప ఎన్నికల సమయంలోనూ మొత్తం ఐదు సార్లు సర్వే నిర్వహించినట్లు కేసీఆర్ అప్పట్లో చెప్పారు. అభ్యర్థి ఎంపిక నుంచి పోలింగ్ కు ముందు వరకూ సర్వేలు నిర్వహిస్తూ పార్టీ నేతలను అప్రమత్తం చేస్తుంటారు కేసీఆర్. అందుకే ఆయనకు అన్ని ఎన్నికల్లో విజయాలు దక్కుతున్నాయంటారు. ఇప్పుడు తాజాగా హుజూరాబాద్ ఉప ఎన్నికల్లోనూ కేసీఆర్ రెండు సార్లు ఇప్పటికే సర్వేలు చేయించారట. మరో మూడు సార్లు సర్వేలు ఉంటాయట. తొలుత ఈటల రాజేందర్ బీజేపీ లో చేరిన తర్వాత తొలి సారి సర్వే చేయించారు. ఈ సర్వేలో బీజేపీ కి బలం లేకపోయినా ఈటల వ్యక్తిగత ఇమేజ్ తో కొన్ని సామాజికవర్గాలు ఆయనకు అనుకూలంగా మారే అవకాశముందని తెలిసింది. దీంతోనే దళిత బంధు పథకం తెచ్చారంటారు. ఇక అభ్యర్థి ఎంపికపై కూడా కేసీఆర రెండోసారి సర్వే చేయించారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు అనేక మంది పోటీ పడ్డారు. అన్ని సామాజికవర్గాల నుంచి నేతలను పేర్లను ఐదుగురిని తీసుకుని నిర్వహించిన సర్వేలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేరు రావడంతో కేసీఆర్ ఆయన వైపే మొగ్గుచూపారంటున్నారు. అందుకే క్షణం ఆలస్యం చేయకుండా రెండు నెలలకు ముందే అభ్యర్థిని ప్రకటించారు. ఇప్పుడు తాజాగా మరో సర్వేను కేసీఆర్ చేయిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

దళితబంధు పథకం అమలు, బీసీలు ఏ పార్టీవైపు మొగ్గు చూపే అవకాశముంది? వంటి విషయాలపై సర్వే నిర్వహిస్తున్నారు. దళిత బంధు పథకంతో బీసీల్లో అసంతృప్తి నెలకొందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సర్వేను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారంటున్నారు. మొత్తం మీద ప్రతి ఎన్నిక మాదిరిగానే కేసీఆర్ హుజూరాబాద్ లో కూడా సర్వే ఫలితాలను బట్టి కేసీఆర్ ముందడుగు వేయనున్నారు.

## చౌదర్ పల్లి లో కొనసాగుతున్న ముమ్మరంగా కోవిడ్ టీకాలు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కోవిడ్ నియంత్రణకు ముమ్మరంగా కొనసాగుతున్న కోవిడ్ వ్యాక్సినేషన్ టీకాలు. అందులో భాగంగానే యాచారం మండలం చౌదర్ పల్లి గ్రామంలో సర్పంచ్ నాయిని నర్సింహ్మా రెడ్డి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వందకు వందశాతం ప్రజలకు టీకాలు పూర్తి చేయాలనే సంకల్పంతో వ్యాక్సినేషన్ చురుకుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ సుమారు వందమందికి పైగా గ్రామ ప్రజలకు టీకాలు వేశామని తెలిపారు. త్వరలోనే ప్రజలందరికీ టీకాలు పూర్తిచేస్తామని, గ్రామాన్ని కరోనా రహిత గ్రామంగా చేయాలన్నదే ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా వర్కర్లు అలివేలు, లక్ష్మమ్మ, పంచాయతీ సెక్రెటరీ వి. జోష్నా రెడ్డి, కారోబార్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## చిరునోముల మాజీ సర్పంచ్ మృతి



బోనకల్, ప్రజా పాలన ప్రతినిధి, అక్టోబర్ 7 : మండల పరిధిలోని చిరునోముల గ్రామ మాజీ సర్పంచ్ శాఖమూరి రాజశేఖర్ ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. రాజశేఖర్ 10 సంవత్సరాలు చిరునోముల గ్రామ సర్పంచ్ గా పనిచేసి గ్రామ అభివృద్ధికి తన కృషి ఎంతో గ్రామ అభివృద్ధికి ఉపయోగకరంగా పని చేశారు. రాజశేఖర్ మరణ వార్త తెలియగానే బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ తరఫున మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల కమిటీ తరఫున మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

## బైకు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



మధిర అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: మధిరమున్సిపాలిటీ పరిధిలో మధిర నుండి ఇల్లందులపడు రోడ్లో లో బైకు పైన మధిర నుండి స్వగ్రామం మామునూరు వెళుతుండగా ఎదురుగా గేదెల రావడంతో బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో ఇద్దరు వ్యక్తులకి తీవ్రగాయాలైన వి వీరిలో బేతుల్ నిఖిల్ వంశీ ప్రవీణ్ వీరికి గాయాలు అయినవి స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో బనిగండ్లపాడు నుండి 108 అంబులెన్సు సంఘటనా స్థలానికి చేరుకొని గాయాలతో ఉన్న వారిని అంబులెన్స్ లో కి తీసుకొని వారికి ఈ ఎన్ టి గజ్జలకొండ శివ నాగేశ్వరరావు పైలెట్ జీ టి రాజు ప్రధమ చికిత్స చేసుకుంటూ మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది

## లార్డ్స్ స్కూల్ బీరప్ప జన్మదిన వేడుకలు



బాలాపూర్: అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: చిన్నారుల మధ్య జరుపుకుంటున్న జన్మదిన వేడుకలు మనస్సుకు తృప్తి గా ఉందనీ ట్రేస్మ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీరప్ప అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడో డివిజన్ కార్పొరేటర్ జన్మదిన వేడుకలను హస్తినాపురం కీర్తన ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో చిన్నారుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అనాధలైన అభాగ్యుల చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, చిన్నారులకు పండ్లు పంచిపెట్టారు. అదే విధంగా పుట్టినరోజు సందర్భంగా మధ్యాహ్నం విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లార్డ్స్ స్కూల్ నిర్వాహకులు బీరప్ప మాట్లాడుతూ.... నా పుట్టినరోజు అనాధల చిన్నారుల మధ్య జరుపుకుంటునందుకు ఆనందంగా, సంతోషంగా, మనస్సుకు తృప్తిగా ఉందని అన్నారు. గీతాంజలి లయన్ క్లబ్ సభ్యులందరూ 43వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నన్ను (బీరప్ప) ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ బీరప్ప సతీమణి సిద్దాల శ్రీలత, కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, లయన్ సుధాకర్ రెడ్డి ,లయన్ వెంకటేశ్వర్ రెడ్డి , లయన్ సంపత్ , జగదీష్ ,గుమ్మా రామకృష్ణ లు కలసి పిల్లల అందరి మధ్యలో కేక్ కట్ చేయించి బీరప్ప జన్మదిన వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలపై సమ్మె నోటీస్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజాపాలన) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నేడు జరిగే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని గురువారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరు లోకేష్ సమ్మె నోటీస్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12765 గ్రామ పంచాయతీలలో సుమారు 36 వేల మంది సిబ్బంది పారిశుధ్యం, నర్సరీలు వాటర్ సప్లై, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూళ్లు, ఆఫీస్ నిర్వహణ, తదితర పనులలో వివిధ కేటగిరీల సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. వీరికి 2019 అక్టోబర్ లో జీవో నెంబర్ 51 విడుదల చేసి రూ 8500 నిర్ణయించి అమలు చేస్తున్నారని, 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 500 మంది జనాభాకు ఒక కార్మికుడు చొప్పున ఖరారు చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులు 2021లో ఉన్న జనాభాకు సేవలు అందిస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులు గతంలో ప్రభుత్వం నిర్ణయించిన 8500 లు నేటికీ అనేక మందికి అందడం లేదని, మల్టీ పర్పస్ వర్కర్ పేరుతో అనేక పనులు చేయిస్తున్నారన్నారు. ఆదివారం సెలవు ను కూడా లెక్క చేయకుండా పనులు చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిఐటియు భావిస్తోందన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలను కార్మికులను కొనసాగించాలని, పిఎఫ్, ఈ ఎస్ ఐ, ప్రమాద భీమా సౌకర్యాలు అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన ఎస్క్ డే పేరిట రూ 2 లక్షలు ఇన్సూరెన్స్ అమలు చేయాలని, విధులలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి రూ 10 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. తదితర సమస్యల పరిష్కారానికై నేడు జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్, యూనియన్ అధ్యక్షుడు శ్రీకాంత్, రాజు, బాలేష్, శంకర్, శశికళ, కార్మికులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్ కు స్థలం కేటాయించండి: ఆర్డిఓకి వినతి అంజేసిన జర్నలిస్టులు




బెల్లంపల్లి అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలని బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ %ఃడ% ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు గురువారం నాడు స్థానిక ఆర్డిఓ శ్యామలదేవి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ వివిధ పత్రికల్లో మరియు న్యూస్ ఛానల్లలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నామని, బెల్లంపల్లిలో ప్రెస్ క్లబ్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. దానిని గుర్తించి మేము నూతనంగా ఇటీవల ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నామని, కానీ ప్రెస్ క్లబ్ కి సొంత భవనం లేకపోవడంతో కార్యాలయాన్ని అద్దె గదిలో కొనసాగిస్తు న్నామని అన్నారు. అద్దె గది కావడంతో ప్రతి నెల అద్దె చెల్లించడానికి మాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇందుకు ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని కేటాయించాలని ఆర్డిఓ శ్యామలదేవి కి వినతిపత్రం అందజేయడం జరిగిందని వారన్నారు, ఆర్డిఓ శ్యామల దేవి సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించే విధంగా చూస్తామని గ్రూపు లేకుండా బెల్లం పెట్టే బెల్లంపల్లి పట్టణ జర్నలిస్టులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి పని చేస్తే తే స్థలాన్ని కేటాయించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి శివ, ఉపాధ్యక్షులు సదానందం, డి, భాస్కర్, ఇరుకుల్ల రమేష్, సహాయ కార్యదర్శి రాజశేఖర్, ప్రచార కార్యదర్శులు నాగరాజ్, నవీన్, మనోజ్ పాండే, కార్యవర్గ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలి: అఖిలపక్ష నాయకుల డిమాండ్




బెల్లంపల్లి అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇటీవల అఖిలపక్ష నాయకుల పై చేసిన నిరాధారమైన ఆరోపణలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిలపక్షం డిమాండ్ చేశారు. గురువారం అఖిలపక్ష నాయకులు రేగుంట చంద్రశేఖర్, గెల్లీ జయరామ్, గుండా మాణిక్యం, కాశీ సతీష్, ఎండీ. గౌస్, అమానుల్లా ఖాన్ స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండిపడ్డారు. ఒకవేళ అఖిలపక్ష నాయకుల పై చేసిన ఆరోపణలను నిరూపించ నట్లయితే కాంటా బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముక్కు నేలకేసి రాస్తామని, లేని ఎడల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తన బినామీలను అడ్డం పెట్టుకొని అభివృద్ధి పేరుతో బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ, సింగరేణి భూములను ఆక్రమిస్తూ కబ్జాలకు పాల్పడుతూ మాఫియాను ప్రోత్సహిస్తున్నారని ధ్వజ మెత్తారు.. పట్టణ ప్రజలకు కనీస పారిశుద్ధ్య త్రాగు నీటిని అందించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఒకవైపు హైకోర్టు మొట్టికాయలు వేస్తూ ఉండగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతూ జేఏసీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని చెప్పడం విడ్డూరంగ ఉందని అన్నారు. పట్టణంలోని టకారియానగర్ మరియు ఎల్లమ్మ గుడి, కన్నాల బస్తిలలో అక్రమాలకు గురైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకునే వరకు తమ పోరాటం ఆగదని ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అఖిలపక్ష నాయకుల పై చేసిన ఆరోపణలకు క్షమాపణ చెప్పకపోతే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సీవోఈలో మెరిసిన నేలకొండపల్లి విద్యార్థి..



పాలేరు అక్టోబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పాల్వంచ సాంఘిక సంక్షేమ గురు కుల బాలుర కళాశాల (సీవోఈ) విద్యార్థులు మెరిశారు. బుధవారంవిడుదలైన ఫలితాల్లో 15 మందిలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి చెందిన . వై. పవన్ 85.52 పర్సంటేజ్ తండ్రి పేరు ఎడవల్లి తిరవయ్య తల్లి వెంకట్రావమ్మఅక్టోబరులో జరిగే అడ్వాన్స్కు ఎంపికయ్యారు. కళాశాల నుంచి 23 మంది మెయిన్స్ పరీక్షలు రాశారు టైల్ సాధించి కళాశాల ప్రథమస్థానంలో నిలిచారు. పవన్ 1 టు 7 తేజ టాలెంట్ స్కూల్ కోదాడ. 8 టు 10 గ్లోబస్ స్కూల్ చిలుకూర్ ఇంటర్ 1 ఫస్ట్ ఇయర్ 2 ఇయర్ పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల (సీవోఈ) అధ్యాపకులనుఆర్సీవో ప్రత్యూష, సీవోఈ ప్రధానాచార్యుడు డా. కె. వెంకటేశ్వర్లు మరియు నేలకొండపల్లి మండలం చెందిన పలువురు అభినందించారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



బాలాపూర్: అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. గురువారం అమ్మలగన్న అమ్మ వారి పలు మండపాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..... దుర్గమ్మ అమ్మలగన్న అమ్మవారి కృపాకటాక్షాలు మన అందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి ఉత్సాహాలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, అలాగే ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బాలాపూర్ గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాధితులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అటుకుల బతుకమ్మ అందరిని ఆదుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, కో ఆప్షన్ సభ్యులు రఘునందున చారి, నాయకులు ఎర్ర జైహింద్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కను నాటి భూమాత కోతను నివారిద్దాం

### మర్పల్లి మండల ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 07 అక్టోబర్ ప్రజాపాలన : మొక్కలు నాటి భూమాత కోతను నివారిద్దాం అని మర్పల్లి మండల ఎంపిడిఓ వెంకట్ రామ్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం బంట్వారం రోడ్డు నుండి మర్పల్లి సరిహద్దు వరకు మొక్కలు నాటేందుకు గుంతలు తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1250 మొక్కలను గ్రామ సర్పంచ్ రాజమండ్రి నుండి తెప్పించారని పేర్కొన్నారు. శుక్రవారం నుండి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. 3360 మొక్కలు నాటవలసిన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని వివరించారు. ప్రధాన రోడ్డు మార్గానికి ఇరువైపులా శుభ్రం చేయించి మొక్కలు నాటుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోమలింగం, ఏపిఓ అంజిరెడ్డి, ఈసి విఠల్ రావు, కార్యదర్శి లక్ష్మీకాంతరావు, సాంకేతిక సహాయకులు విష్ణువర్ధన్, పురుషోత్తం, అశోక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగయ్య రాములు అశోక్ సర్పంచ్ మహ్మద్ బి ఎక్స్ కో ఆప్షన్ మెంబర్ కరీముద్దీన్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ 5లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, అక్టోబర్7 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ ఈస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో రూ 5 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజి పనులను స్థానిక కార్పొరేటర్ మోదుగు లావణ్యశేఖర్ రెడ్డితో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డివిజన్లోని సమస్యలను పరిష్కరిస్తూరీ, డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, మోదుగు మోహన్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరు వేయించుకోవాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మంచాల మండలం లో చిత్తాపూర్ గ్రామంలో గురువారంరోజు చిత్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కోవిడ్ వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభించడం జరిగింది చిత్తాపూర్ గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని మనవి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు నాగరాజు సెక్రటరీ రాజేష్ స్కూల్ చైర్మన్ చింతకింది కృష్ణ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కవిత. సూపర్వైజర్ మనోజ్ కుమార్. ఆశ వర్కర్ రుక్మిణి. సునంద. అంగన్వాడీ టీచర్ జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

**సిలబస్ పూర్తి చేయకుండా పరీక్షలు ఎలా పెడతారన్న విద్యార్థులు**
**పరీక్షలపై ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని పునరాలోచించాలని డిమాండ్**



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్07, ప్రజాపాలన: ఇంటర్ ప్రమోట్ అయినా మొదటి సంవత్సరం పరీక్షలపై ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని పునరాలోచించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులు ధర్నా చెపట్టారు. ముందుగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,విద్యార్థుల ఈసమస్యపై కలెక్టర్ కార్యాలయ ఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 25వ నుండి గత సంవత్సరం ప్రభుత్వం ప్రమోట్ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొదటి సంవత్సరం పరీక్ష నిర్వహించాలని ఇంటర్ బోర్డు టైంటేబుల్ విడుదల చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా కరోనా తీవ్ర రూపంలో విజృంభించడంతో రాష్ట్రంలో విద్యాసంస్థలు మూతపడ్డాయని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు పరీక్షలు నిర్వహించడానికి కి అవకాశం లేకపోవడంతో 2019-2020 విద్యా సంవత్సరం విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రమోట్ చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా 2020-2021 విద్యా సంవత్సరం కూడా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను ప్రమోట్ చేశారని ఐతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మార్చుకొని కార్పొరేట్ కళాశాలల కోసం పరీక్షలు సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు. ఈ 18 నెలల కాలంలో ప్రభుత్వ కాలేజీల్లో 1700 గేస్ట్ లెక్చరర్ పోస్టులు రెన్యూవల్ చేయలేదని ,దింతో ప్రభుత్వ కాలేజీల్లో ఆన్లైన్ లో కూడా తరగతులు కూడా జరగలేదని పేర్కొన్నారు.లెక్చరర్ లేక పాఠాలు జరగక టీవీ పాఠాలు అర్థం కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కరోనా తీవ్రత తగ్గడంతో మళ్ళీ విద్యాసంస్థల ప్రారంభం ఐనప్పటికీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, గురుకులాలు ప్రారంభం కాలేదని అన్నారు. కానీ ప్రభుత్వం ఈ నెలలో పరీక్షలు పెట్టాలని షెడ్యూల్ ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీలు ప్రారంభం కాకపోయినా, హాస్టల్స్ తెరవక పోయినా పరీక్షల పెడతామని ఇంటర్ బోర్డు మొండిగా పోవడం అంటే దేనికి కార్పొరేట్ విద్యాసంస్థలకు లాభం చేకూరడానికే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పవన్ కళ్యాణ్, సమీర్, నాదీమ్, అభిషేక్, వర కృష్ణ, సురేష్, నవీన్, రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొటాలగూడ పలుగుట్ట శ్రీనివాస్ ఎన్నిక

**జిల్లా బిజెపి అధ్యక్షులు తొడిగల సదానంద్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 0 7 అక్టోబర్ ప్రజా పాలన : బిజెపి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చెందిన పలుగుట్ట శ్రీనివాస్ ను నియమించామని బిజెపి జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా అధ్యక్షుని స్వగృహంలో బిజెపి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా కొటాలగూడ గ్రామానికి చెందిన పలుగుట్ట శ్రీనివాస్ ను బిజెపి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కరంతోడ్ రాఘవన్ నాయక్ ల ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు మాట్లాడుతూ..పార్టీని పటిష్ఠపరిచేందుకు అహర్నిశలు కృషి చేయాలని హితవు పలికారు. బిజెపి తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు పని చేయాలని సూచించారు. బిజెపి కిసాన్ సెల్ జిల్లా నూతన ఉపాధ్యక్షులు మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు చేరుస్తామని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజోపయోగ పథకాలు దీర్ఘకాలంగా ఉపయోగపడుతాయని స్పష్టం చేశారు. దేశాన్ని రక్షించడమే కాకుండా అవినీతి మరక లేని ప్రభుత్వం అని కొనియాడారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రను సంపూర్ణ విజయవంతం అయ్యేందుకు నా వంతు సహకారం అందజేస్తాను అన్నారు. రైతు సంఘాలను పార్టీ వైపు మొగ్గు చూపేలా కృషి చేస్తానని వివరించారు. నాకు బిజెపి కిసాన్ సెల్ ఉపాధ్యక్షుని పదవి ఇచ్చేందుకు కృషి చేసిన వారందరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కు, జిల్లా అధ్యక్షులు తొడిగల సదానంద్ రెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షులు కరంతోడ్ రాఘవన్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆడపడుచులకు సారేగా బతుకమ్మ చీరలు



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో చీరల పంపిణీ సందర్భంగా. వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి మాట్లాడుతూ ప్రతిష్టత్మాకంగా చేపట్టిన బతుకమ్మ దసరా పండుగ కానుకగా మహిళా అడపడుచులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ ఒక పెద్ద అన్నగా ఆడపడుచులకు సారెగా చీరల పంపిణి కార్యక్రమం చేపట్టారని అన్నారు అందులో భాగంగా గురువారం రోజు మున్సిపాలిటీ పరిధిలో చీరాల పంపిణి కార్యక్రమం మున్సిపాలిటీ చేర్మెన్ కప్పరి స్రవంతి చందు మరియు వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి పాల్గొని మహిళలకు చీరల పంపిణీ చేశారు.

## సి ఐ టి యు గోడపత్రిక ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:కనీస వేతనాల జీవోల సాధనకై అక్టోబర్ 8న జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయండి -డి.కిషన్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిఅక్టోబర్ 8న జరగనున్న రాష్ట్ర వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో మున్సిపల్ కార్మికులతో "గోడ పత్రిక"ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్ మాట్లాడుతూ 73 షెడ్యూల్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు మరియు మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాల జీవోలను గత 11 సంవత్సరాలుగా సవరించకుండా కాలయాపన చేస్తున్నారనీ, ముఖ్యంగా ఇటీవల విడుదలైన 5 జీవోలను గెజిట్ చేయకుండా పరిశ్రమల యజమానులు, కాంట్రాక్టర్ల ఒత్తిడికి లొంగి గెజిట్ చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వం వెంటనే విడుదల చేసిన జీవోలను గెజిట్ చేయాలనీ మరియు గత 11 సంవత్సరాలుగా సవరణ చేయని జీవోలను వెంటనే సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నిబంధనలు చేర్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారన్నారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీ ప్రకారం జూన్ నెలలో 30శాతం వేతనాలు పెంచి జీఓ ఎం.ఎస్ నెం 60ని విడుదల చేసినప్పటికీ ఆ జీవోను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా అక్టోబర్ 8న జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కయాంజల్ మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్.నగేష్ నాయకులు పి.మురళి,రంగయ్య, రాములు, గోపాల్,ముత్యాలు,యాదయ్య, స్వరూప,పారిజాత, యాదమ్మ,అరుణమ్మ,మైసమ్మ, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## వెలుగు గుట్టలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



మేడిపల్లి, అక్టోబరు 7 (ప్రజా పాలన ప్రతినిధి) ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ దుర్గాపరమేశ్వరి అమ్మవారికి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా మరియు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఉదయం 5.00 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనము అంకురార్పణ, కంకణ ధారణ, అమ్మవారికి పంచామృత అభిషేకము, శ్రీసూక్తం మరియు దుర్గాసూక్త విధానంతో మహాభిషేకము, బాలాత్రిపుర సుందరి అలంకారము సుహాసినిలచే కుంకుమార్చన తీర్థ ప్రసాద వితరణ జరిగింది. తదనంతరం 9.30 నిముషాలకు చండీహెూమం ప్రారంభమైనది. 12 గంటలకు పూర్ణాహుతి మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ అత్యంత కన్నుల పండుగగా జరిగినది.అలాగే అన్న ప్రసాద వితరణ జరిగింది సాయంత్రం 6 గంటలకు శ్రీచక్రానికి పుష్పార్చన రాత్రి ఏడు గంటల 45 నిమిషాలకు ఊంజల్ సేవ అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మరియు అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కరోనాను తరిమికొట్టేందుకు వ్యాక్సినేషన్ వేయించుకోవాలి: ధర్మాపూర్ గ్రామ సర్పంచ్ బోడ అనిల్



వికారాబాద్ బ్యూరో 07 అక్టోబర్ ప్రజాపాలన : కరోనాను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కోవిడ్ 19 వ్యాక్సినేషన్ ను వేయించుకోవాలని ధర్మాపూర్ సర్పంచ్ బోడ అనిల్ పిలుపునిచ్చారు. గురువారం వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని ధారూర్ మండలానికి చెందిన ధర్మాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బోడ అనిల్ అధ్యక్షతన కోవిడ్ 19 వ్యాక్సినేషన్ ను ఎంపిహెచ్ఎ (ఫిమేల్) మహబూబి, పంచాయతీ కార్యదర్శి శివసాయి రాఘవన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ అనిల్ మాట్లాడుతూ.. బుధవారం రాత్రి 19 వ్యాక్సినేషన్ తీసుకోవాలని డప్పు చాటింపు చేయించామని స్పష్టం చేశారు. ధర్మాపూర్ గ్రామంలో 324 మంది వ్యాక్సినేషన్ తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో ఆడవారు 167 మగవారు 157 మంది ఉన్నారని వివరించారు. గురువారం 150 మందికి వ్యాక్సినేషన్ ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారని చెప్పారు. గురు, శుక్రవారం రెండు రోజుల్లో ధర్మాపూర్ గ్రామస్థులు అందరికీ వ్యాక్సినేషన్ వేయించి పూర్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఒక్క వాయిల్లో 10 మందికి సరిపోయే వ్యాక్సినేషన్ మందు ఉంటుందని వివరించారు. గ్రామస్తులందరూ వాక్సినేషన్ వేయించుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. అందరికీ వ్యాక్సినేషన్ పూర్తి చేయించి కరోనా మహమ్మారిని మా ఊరి పొలిమేరను దాటిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడెం శాంతమ్మ, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్ కే.మంజుల అంగన్వాడీ టీచర్ నర్సమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి పల్లె ప్రకృతి వనంలో బోర్ వేసేందుకు పని ప్రారంభించిన సర్పంచ్, ఎంపీటీసీ



ఇబ్రహీంపట్నం అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీం పట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశానుసారం గురువారం మండల ప్రజా పరిషత్ నుండి మంజూరైన నిధులతో పోల్కంపల్లి గ్రామ పల్లె ప్రకృతి వనంలో బోరు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ చెరుకూరి ఆండాలు గిరి, మరియు ఎంపీటీసీ మంగ రవీందర్ కొబ్బరికాయలు కొట్టి,పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షరీఫ్, వార్డు సభ్యులు శశిరేఖ, ధనేశ్వర్, స్వరూప, యాదయ్య, బాలమని, శ్రీను, మనెమ్మ, బాబయ్య, యాదిరెడ్డి, మల్లమ్మ, నరసింహ్మా, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 25వ డివిజన్లో బతుకమ్మ సంబరాలు



మేడిపల్లి, అక్టోబర్7 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని మహిళామణులు ఎంగిలి పువ్వుల బతుకమ్మ పండగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విహారిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ, సాయి నగర్ హిల్స్ కాలనీ మరియు క్రాంతి కాలనీలలో నిర్వహించిన బతుకమ్మ పండగ సంబరాల్లో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోటుమంచి సునీల్, ప్రధాన కార్యదర్శి జెట్ట చంద్రశేఖర్ మరియు మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్లో దశల వారీగా అభివృద్ధి పనులు కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ డివిజన్లో దశల వారీగా అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరించనున్నట్లుగా కార్పొరేటర్ మందముళ్ళ రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.డివిజన్లోని సెవెన్ హిల్స్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను గురువారం రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలవాసులు డ్రైనేజీ సమస్యలను కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. సకాలంలోనే డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయనున్నట్టుగా తెలిపారు.కార్యక్రమంలో ఏఈ వసంత, కాలనీ అధ్యక్షుడు శ్రీధర్ గుప్త, మధుకర్ రెడ్డి, భాను,శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ కమీషన్ ను కలిసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



హైదరాబాద్ అక్టోబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు రాష్ట్రాలలో (ఏ పీ, టి ఎస్) ఎస్ సి ల ను (ఏ బి సి డి లు )గా వర్గీకరణ చేయవద్దని ఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసిన మాలమహానాడు బృందం. తెలుగు రాష్ట్రాలలో ఎస్సీలను (ఏ బి సి డి) ల వర్గీకరణ వద్దని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి సుప్రీం కోర్టు తీర్పులకు గతంలో ఎస్సీ కమిషన్ నివేదికలను వ్యతిరేకమని అన్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో సమాధానమిస్తూ ఎస్సీల వర్గీకరణ సాధ్యం కాదని ఎందుకంటే దేశంలో మెజారిటీ రాష్ట్రాలు ఒప్పుకోవడం లేదని ఇది జాతీయ సమన్యని పార్లమెంటులో ప్రకటించారని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు శ్రీ జి చెన్నయ్య న్యూఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ విజయ్ శాంప్లా కు అక్టోబర్ 6 వ తేదీ నాడు విన్నవించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ సుప్రీంకోర్టు వర్గీకరణ కాకుండా అత్యంత వెనుకబడిన ఉప కులాల సాధికారతకు ఎన్నో నిర్మాణాత్మకమైన సూచనలు చేసిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత వర్గీకరణ శాస్త్రీయ బద్ధత, చట్టబద్ధత కాలం చెల్లిన డిమాండు అన్నారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ సైతం ముఖ్యంగా తెలంగాణలో విద్య ఉపాధి వివిధ సంక్షేమ పథకాలలో మాలల కంటే మాదిగలు వారి జనాభా కంటే మించిన వాటితో లబ్ధి పొందుతున్నారని పీడిత వర్గాలు ఏకం కాకుండా చేయుటకు పన్నిన మను వాదుల రాజకీయ ఓటు బ్యాంకు కుట్రేనని చెన్నయ్య జాతీయ ఎస్సీ చైర్మన్ కు విన్నవించామన్నారు. జాతీయ ఎస్సీ చైర్మన్ విజయ్ శాంప్లాను చెన్నయ్యతో పాటు ప్రముఖ దళిత నాయకుడు ప్రకాష్ కూడా వెంట ఉన్నారు.



## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి తలసాని

అమీర్ పేట్ జోన్(ప్రజాపాలన ప్రతినిధి) :ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించగలమని అన్నారు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న అనంతరం గురువారం ఉదయం ఆయన బల్కంపేట్ ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రుల ప్రారంభం సందర్భంగా ఎల్లమ్మ తల్లి దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కి ఈవో అన్నపూర్ణ ,మాజీ కార్పొరేటర్ శేషు కుమారి ,పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు.

## సర్పంచ్ జంగా పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజ



ఎర్రుపాలెం అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బనిగండ్లపాడు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా సర్పంచ్ జంగా పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజ చేయటం జరిగింది. జంగా గుర్నాథరెడ్డి అమ్మవారి విగ్రహాన్ని దాత గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి విగ్రహాన్ని దాతగా ఇచ్చినటువంటి గురునాథ రెడ్డి ని అభినందించారు. అనంతరం దసరా పండుగ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు శీలం ఉమా మహేశ్వరి, వార్డ్ నెంబర్ లక్ష్మి, మహిళలు గ్రామప్రజలు, యూత్ పాల్గొన్నారు

## రోడ్డును మరమ్మత్తు చేయాలి



బోనకల్, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు నుండి రావినూతల వైపు వెళ్లే రోడ్డును వేంటనే మరమత్తులు చేయాలని రైల్వే గేట్ మూసివేసి నందున రావినూతల వైపు రహదారి రోడ్డు మొత్తం గుంటలు ముళ్ల కంపతో రాకపోకలకు ఇబ్బంది ఉన్నందున అధికారులు స్పందించి వెంటనే గుంతలను ముళ్ల కంచెను తొలగించాలని, బైక్ లు కారులు వేళ్ళే పరిస్థితి లేదు కనుక కారులు రావేది కాక ఆళ్లపాడు కు కలకోట వైపు నుంచి 20 కిలో మీటర్లు దూరం నుంచి రావటం జరుగుతుంది.రావినూతల రోడ్డు రిపేర్ చేస్తే 8, కిలో మీటర్లు దూరం తో రావచ్చును. ఇప్పుడు ఉన్నా ప్రేట్రోలు డిజిల్ దరలు ఆకాశాన్ని అంటు తున్నాయి ప్రయాణం చేయాలంటే ఏక్కడ ఏమి ఇరిగి పోతాయో అని ప్రయాణీకులు భయాందోళనలు చేందుతున్నారు. వేంటనే రొడ్డు పక్కన ఉన్నా ముళ్ల కంప ను గుంటలు పూడ్చాలనీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## క్రీడాకారులకు ఎయిడ్స్ అవగాహన: మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య




మధిర అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుత సమాజంలో ఎన్నో మానసిక సామాజిక రుగ్మతలు ఉంటాయి. వాటిల్లో ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాది ఒకటి. మరి అలాంటి జబ్బు బారిన ఎవరు పడకూడదు అని ప్రముఖ సామజిక సేవకుడు మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య తెలియపరిచారు. గురువారం ఉదయం స్థానిక మధిర టౌన్ లో టీవీఎం స్కూల్ నందు గత 15 రోజులు నుండీ మహబూబాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్ కు చెందిన మద్ది శ్రీనాధ్ రగ్బీ క్రీడ వివిధ గ్రామల బాలికలకు మధిర క్రాంతి ట్రాన్స్పోర్ట్ యజమాని నాగరాజు సహకారంతో రగ్బీ క్రీడ కోచింగ్ నడుస్తూ వుంది. ఈ సందర్భంగా టీవీఎం వాకర్స్ క్లబ్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున లంకా కొండయ్య వినూత్నంగా యువ క్రీడాకారులకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాది పై సంపూర్ణ %శీ% గా అవగాహన పరిచినారు. అనంతరం హెచ్ఐవి /ఎయిడ్స్ బ్రోచర్ లు అందరికి పంపిణి చేసినారు. అదేవిధంగా స్టాప్ ఎయిడ్స్ టాక్ ఎయిడ్స్ చిత్ర ప టా లను ప్రదర్శించినారు. ఈ కార్యక్రమం లో %జూవ్% చేరుపల్లి హరి మరియు టీవీఎం వాకర్స్ క్లబు సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఆనందం



బాలాపూర్: అక్టోబర్6, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ ఆడబిడ్డలందరికీ తీరొక్క పువ్వుల తెలంగాణ పండగ, తెలంగాణ సంస్కృతి చిహ్నంగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేషన్ మేయర్. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదరుగుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని ఆమె చేతుల మీదగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రజలందరికీ ఎంగిలి పువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఆడబిడ్డ లందరికీ తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి చిహ్నంగా భావిస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేన, రామోజీ అమిత శ్రీశైలం చారి, కోఆప్షన్ సభ్యుడు జగన్మోహన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక




మధిర, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:మధిర రైల్వే స్టేషన్ ఆవరణంలోని రామాలయంలో గురువారం ఉదయం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించడం జరిగిందని ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రమల నర్సిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమం డి.వి.ఎం సోమేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మద్దినేని రామారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన తెలంగాణలో అగ్రిగోల్డ్ ఆస్తులు సుమారు 1000 కోట్ల పైనే ఉన్నాయని అగ్రిగోల్డ్ బాధితులకు ఇవ్వాల్సిన 500 కోట్లు మాత్రమేనని, ఆంధ్ర రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులకు పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి అగ్రిగోల్డ్ బాధితుల ఆదుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. అగ్రిగోల్డ్ అసోసియేషన్స్ కమిటీ ఎన్నిక ఈ సందర్భంగా జరిగిందన్నారు. అధ్యక్షులుగా ఎర్రమల నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి రాణి, ప్రధాన కార్యదర్శిగా మునగనూరు మురళీధర్, కోశాధికారిగా కొండపర్తి నరసింహారావును ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, అచ్చయ్య, రాములు, నాగేశ్వరరావు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తులేకలాన్‌లో ఘనంగా దుర్గామాత ప్రతిష్ట మహోత్సవం



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:. దుర్గాష్టమి నవరాత్రులను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. అమ్మవారి విగ్రహ మంగళపల్లి పిఏ సీఎస్ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి అశ్విని దంపతుల సహకారంతో గ్రామ సర్పంచ్ యాదగిరి రజిత దంపతుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో దుర్గా మాతకు నలం చక్రవర్తుల వెంకటయ్య ఆచార్యులు, సుదర్శన్ ఆచార్యుల వేదమంత్రాలతో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహప్రతిష్ట చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామంలో దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుపుతామని అందులో భాగంగా జగన్మాత నవ అవతారాలను అత్యంత భక్తితో పూజించే పర్వదినాలు శరన్నవరాత్రులను ఆశ్వయుజ పాడ్యమి నుంచి నవమి వరకు తొమ్మిది రూపాలుగా అలంకరించి ఆరాధించడం జరుగుతుందని అన్నారు. నైవేద్యాలను కూడా రోజుకో వంటకం చేసి నైవేద్యంగా సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మంగళపల్లి పిఏసిఎస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ నాగటి నాగమణి, రాజిరెడ్డి, భత్తుల విజయ, రంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి, వార్డ్ మెంబర్ సామ జంగారెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నెర్రెపల్లి దుర్గామాత పూజలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండలం నేరపల్లి గ్రామంలో డ్రీం బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో గురువారంప్రతిష్టించిన దుర్గామాత పూజలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులను అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని ఆయన అన్నారు. అమ్మవారి దయ వల్ల ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసాయి. పాడిపంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. అనంతరం డ్రీమ్ బాయ్స్ ఆధ్వర్యంలో లో మర్రి నిరంజన్ రెడ్డి కి శాలువాలతో సన్మానించి, జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎం ఏం ఆర్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ రవీందర్, రాజ శేఖర్ రెడ్డి, బాల కృష్ణ, వేణు, జగదీష్, నాగ రాజు గౌడ్, శ్రీకాంత్, కర్ణకర్, సాయి కిరణ్, ఎంఎన్ ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రైతు లపై కక్ష సాధింపు మానుకోవాలి:టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు హెచ్చరిక



కోరుట్ల, అక్టోబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి):తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏడాది కాలం గా దేశ రాజధాని ఢిల్లీ లో రైతు లు సత్యాగ్రహ లు ధర్నాలు నిర్వహిస్తు న్నారని వారికి మద్దత్తు గా ఉత్తరప్రదేశ్ లోని లఖమ్ పూర్ ఖేరి లో స్థానిక రైతులు ధర్నా నిర్వహిస్తే కేంద్రహోమ్ శాఖ సహాయమంత్రి అజయ్ మీశ్రకుమారుడు రైతు లపై నుండి వాహనం నడిపి నలుగురు రైతులమృతి కారకుడు అయ్యాడనితెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.గురువారం రోజున స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుచు దేశం లో రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించక పొగ కనీసం వారికి జీవించే జీవించే హక్కు ను కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని జువ్వాడి కృష్ణారావు అన్నారు. కేంద్ర మంత్రిని వెంటనే పదవి నుండి తప్పించాలని ఆయన కుమారున్ని వెంటనే అరెస్ట్ చేయాలనీ కృష్ణారావు డిమాండ్ చేశారుఇలాంటి ప్రభుత్వలకు పాలకులను త్వరలో నే ప్రజలు గద్దె దించే రోజులు వస్తాయని కృష్ణారావు హెచ్చరించారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దసరా మహోత్సవాలు



మధిర, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి: మధిరలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ దసరా పండుగకు ఉత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అమ్మవారి దీవెనలు ఎప్పుడూ ఉంటున్నాయని అదే భాగంగా మొదటి రోజున అమ్మవారు కి బాల త్రిపుర సుందరి అలంకరణ జరిగింది .భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అందరూ తీర్థప్రసాదాలు స్వీకరించారు వారు తెలిపారుఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్ రావు మరియు ఆలయ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు

## టపాకాయల దుకాణాల్లో పోలీసుల ఆకస్మిక సోదాలు



కోరుట్ల, అక్టోబరు 07, ప్రజాపాలన ప్రతినిధి:కోరుట్ల పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా టపాకాయల వ్యాపారం నిర్వహిస్తున్న పలు షాపుల్లో ఎస్ ఐ చిర్ర సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం మెరుపు దాడులు చేశారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా టపాకాయలు నిల్వ ఉంచిన మూడు షాపుల్లో ఉన్న మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మందుగుండు సామాగ్రి అగ్నిమాపక సిబ్బందికి అప్పగించారు.ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ లైసెన్సు లేకుండా టపాకాయలను నిల్వ ఉంచిన అమ్మకాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జన సమర్ధ ప్రాంతాల్లో మందుగుండు సామాగ్రి నిల్వ ఉంచడం ద్వారా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.లైసెన్స్ పొందిన వ్యాపారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రాంతాల్లోనే విక్రయాలు జరపాలని సూచించారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు నాచుపల్లి



కొడిమ్యాల, అక్టోబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల నాచుపల్లి గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు సర్పంచ్ అంబటి లత తిరుమలేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం అరుణ సీనియర్ సివిల్ జడ్జి జగిత్యాల మరియు న్యాయవాదులు ప్రజలకు న్యాయవ్యవస్థ గురుంచి మోటార్ వాహనాల గూర్చి, ప్రమాదాల గూర్చి, భూమి వివాదాల గూర్చి, గ్రామంలో అల్లర్లు, గొడవలు చేసుకోకుండా ప్రజలు శాంతిగా పండగలు జరుపుకోవాలని సూచనలు ఇచ్చారు.గ్రామ ప్రజలకు మంచి అవగాహన కలిపించారని ప్రజలు ఇకనుండి న్యాయవాదులు చెప్పిన విధంగా యువత మంచి మార్గంలో నడుచుకోవాలని గ్రామప్రజలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాదులు బండ బాస్కర్ రెడ్డి,డబ్బు లక్ష్మరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ మేనేని రాజనర్సింగరావు,ఎంపీడీవో పద్మ,ఎస్ఐ మహేందర్ ఉప సర్పంచ్ బొజ్జ నర్సయ్య, ఉప అధ్యక్షుడు రోడ్డ శరత్, వార్డ్ సభ్యులు, మహిళలు ఆఫీస్ సిబ్బంది మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# భర్తను ఒక ఆట ఆడేసిన సన్నీ




ఒక ఇమేజ్ వచ్చిన తర్వాత.. దాని నుంచి బయటకు రావటం అంత తేలికైన విషయం కాదు. అందులోకి కొందరికి మాత్రమే పరిమితమన్న చెడ్డ పేరుతో ఎంట్రీ ఇచ్చి.. తన మాటలతో.. చేతలతో అందరికి ఆమోదయోగ్యంగా మారటం కొందరికి మాత్రమే సాధ్యం. సల్మాన్ ఖాన్ ను చూసేందుకు హిందీ బిగ్ బాస్ షోకి వచ్చి.. పెను సంచలనంగా మారటమే కాదు.. తనకున్న పాత ఇమేజ్ తో అందరి నోట నానిన నటి సన్నీ లియోని. పెద్దల సినిమాల్లో నటించిన ఆమె వ్యవహారం అప్పట్లో హాట్ టాపిక్ అయ్యింది. ఈ షోతో భారత్ కు.. బాలీవుడ్ కు ఇట్టే కనెక్టు అయిన ఆమె.. చాలా త్వరగానే తనకున్న ఇమేజ్ ను పోగొట్టుకొని మిగిలిన సెలబ్రిటీల మాదిరి మారారు. దీనికి తోడు తనలోని మార్పును ఆమెఅందరికి అర్థమయ్యేలా సక్సెస్ అయ్యారు. ఆమె మీద నెగిటివ్ ఫీలింగ్ ఉన్న వారు సైతం పాజిటివ్ అయ్యేలా ఆమె తీరు ఉండటం మరో సానుకూలాంశంగా చెప్పాలి. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఆమె.. తాజాగా ఒక ఫన్నీ వీడియోను షేర్ చేశారు. భర్త డేనియల్ వెబర్ తో ఆమె చేసిన ఫ్రాంక్ వీడియో ఇప్పుడు అందరిని ఆకట్టుకుంటోంది. తాళ్లతో కలిసి వాటర్ బాటిళ్లను రెండు చేతులకు కట్టేసింది. అనంతరం రెండు చేతుల మీద స్టీల్ గిన్నె.. పుస్తకాలు ఒకటి తర్వాత ఒకటి పెడుతూ.. ఫర్లేదా? ఈ బరువును మోస్తావా? అని అడగటం.. అతను ఫర్లేదనటం వరకు ఓకే. అనంతరం పిండి ఉన్న క్లాత్ ను పెట్టింది. మరింత బరువు మోయగలనన్న వేళ.. అతడు చూడకుండా కత్తెరతోతాళ్లు కట్ చేయటం.. ఒక్కసారి పిండి మొత్తం ముఖం మీద పడటం.. కామెడీగా ఉంది. ఈ వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి.. అందరి ముఖాల్లోనవ్వులు చిందిలే చేస్తోంది. ఈ వీడియోకు అందరు పాజిటివ్ గా స్పందిస్తూ లైకులు.. కామెంట్లు పెడుతున్నారు.

# రీమేక్ సరే.. రీచ్ అవ్వగలరా!





ఒక సినిమా సక్సెస్ అవ్వగానే ఇతర భాషల్లో రీమేక్ చేయడానికి రెడీ అయిపోతున్నారు ఫిల్మ్ మేకర్స్. ఒరిజినల్ని రీచ్ అవుతున్నారా అంటే మాత్రం జవాబు చెప్పడం కష్టం. ముఖ్యంగా 'అంధాధున్' లాంటి కల్ట్ మూవీస్ విషయంలో ఆడియెన్స్ పెదవి విరిచే ప్రమాదం ఎక్కువే. ఈ మూవీ ఇటీవలే తెలుగులో 'మాస్ట్రో'గా వచ్చింది. తమిళంలో 'అంధగన్'గా తెరకెక్కుతోంది. రేపు మలయాళంలో 'భ్రమమ్'గా రిలీజవుతోంది. పైగా 'అంధాధున్' రిలీజై మూడేళ్లు కావడంతో ఈ టాపిక్ మరోసారి తెరపైకొచ్చింది సినిమాని నేచురల్గా తీయాలని కొంతమంది దర్శకులు ఎలా అనుకుంటారో.. అత్యంత సహజంగా నటించాలని కొందరు యాక్టర్స్ కూడా ఆరాటపడతారు. అలాంటి హీరోల్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఆయుష్మాన్ గురించి. చూడటానికి పక్కింటి కుర్రాడిలా ఉంటాడు. ఏ పాత్ర చేసినా ఆ పాత్రలాగే అనిపిస్తాడు తప్ప నటన అనే ఫీలింగ్ కలగనివ్వడు. ఇక 'అంధాధున్' కోసం అతడు చేసిన హార్డ్ వర్క్ గురించి తెలిస్తే వహ్వా అనకుండా ఉండలేరెవ్వరూ. ఈ సినిమాలో ఆయుష్మాన్ చూపులేని వాడిగా కనిపించడం కోసం సెక్లెరల్ లెన్స్ రెడీ చేశారట. ఇవి చాలా కాస్ట్లీ. కొందామంటే దొరకవు కూడా. అందుకే ఆర్డర్ చేసి మరీ తయారు చేయించాడు దర్శకుడు శ్రీరామ్ రాఘవన్. అయితే ఇవి పెట్టుకోగానే ఎనభై శాతం చూపు తగ్గిపోతుందట. ఆపైన బ్లాక్ గ్లాసెస్ కూడా పెట్టుకోవాలి కాబట్టి మరో పది శాతం విజన్ తగ్గుతుందట. అవి కళ్లకి ఉన్నంతసేపు ఈ ఇబ్బంది తప్పదు. అయినా కూడా వాటిని పెట్టుకునే నటించాడు ఆయుష్మాన్ తొంభై శాతం చూపు లేకపోవడమంటే దాదాపు బ్లైండ్ కిందే లెక్క. అయినా జాగ్రత్తగా ప్రాక్టీస్ చేసి నిజమైన అంధుడిలా అద్భుతంగా నటించాడు. మ్యుజీషియన్ రోల్ కాబట్టి పియానో కూడా నేర్చుకున్నాడు ఆయుష్మాన్. ఆ సమయంలో కూడా ఐ మాస్క్ వేసుకునే ఉండేవాడట. పర్ఫెక్షన్ కోసమని డైలీ చేసుకోవాల్సిన పనులు కూడా ఐ మాస్క్ వేసుకునే చేసేవాడట. అంత కష్టపడ్డాడు కాబట్టే నేషనల్ అవార్డు సైతం వరించింది. దాంతో రీమేక్స్పై అందరి దృష్టి ఉంది. తెలుగులో ఆల్రెడీ డిజప్పాయింట్ చేసింది. మరి మిగతా భాషల్లో ఎలా ఉంటుందో ఏ ఒక్కరైనా తమ పర్ఫార్మెన్స్తో ఆయుష్మాన్ని రీచ్ అవ్వగలరేమో చూడాలి!

# దసరా రేసు నుంచి తప్పుకోనున్న సితార టీమ్..?



కరోనా సెకండ్ వేవ్ తర్వాత వస్తున్న తొలి పెద్ద పండుగ దసరా సీజన్ లో రిలీజ్ డేట్ కోసం అనేక సినిమాలు పోటీ పడ్డాయి. చివరకు 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' 'మహా సముద్రం' 'వరుడు కావలెను' వంటి మూడు క్రేజీ మూవీస్ బరిలో దిగుతున్నట్లు ప్రకటించాయి. అయితే ఇప్పుడు విజయదశమి కి బాక్సాఫీస్ వద్ద ద్విముఖ పోటీగా మారే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందుతున్న 'వరుడు కావలెను' చిత్రాన్ని దసరా రేసు నుంచి తప్పించే ఆలోచన చేస్తున్నారట. ఈ సినిమాని అక్టోబర్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఇంతకముందు ప్రకటించారు. కానీ ఇప్పుడు దీపావళి బరిలో నిలపాలని చూస్తున్నారని.. నవంబర్ 4వ తేదీని లాక్ చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజమెంతో తెలియాలంటే సితార టీమ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. కాగా "వరుడు కావలెను" చిత్రంలో యంగ్ హీరో నాగ శౌర్య – రీతూ వర్మ జంటగా నటించారు. ఈ సినిమాతో లక్ష్మీ సౌజన్య ఇండస్ట్రీకి డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది లవ్ అండ్ కామెడీ – ఎమోషన్స్ కలబోసిన కుటుంబ కథా చిత్రమని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్ – సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. 'వరుడు కావలెను' చిత్రానికి ఎస్ఎస్ థమన్ – విశాల్ చంద్ర శేఖర్ దీనికి సంగీతం సమకూర్చారు. వంశీ పచ్చిపులుసుల – విష్ణు శర్మ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా.. నవీన్ నూలి ఎడిటర్ గా వర్క్ చేశారు. ఈ చిత్రంలో నదియా – మురళీశర్మ – వెన్నెల కిశోర్ – ప్రవీణ్ – హర్ష వర్ధన్ – హిమజ – రజిత తదితరులు ఇతర పాత్రలు పోషించారు.

# రాజమౌళి కాకుండా .. రవితేజ లేకుండా 'విక్రమార్కుడు 2'?



రవితేజ కెరియర్లో చెప్పుకోదగిన సినిమాలలో 'విక్రమార్కుడు' ఒకటిగా కనిపిస్తుంది. మాస్ మహారాజ్ గా రవితేజను నిలబెట్టడంలో ఈ సినిమా పాత్ర కూడా ప్రధానమైనదే. విజయేంద్ర ప్రసాద్ రచించిన కథకు రాజమౌళి దృశ్య రూపం ఇచ్చాడు. రవితేజ ఈ సినిమాలో ద్విపాత్రాభినయం చేశాడు. ఆ తరువాత కూడా రవితేజ ద్విపాత్రాభినయం .. త్రిపాత్రాభినయం చేసిన సినిమాలు ఉన్నాయి. కానీ 'విక్రమార్కుడు' లెక్కవేరు. ఈ సినిమాలోని రెండు పాత్రల మధ్య గల వైవిధ్యం ప్రేక్షకులతో విజిల్స్ వేయిస్తుంది .. కన్నీళ్లు పెట్టిస్తుంది. రవితేజ సరసన నాయికగా అనుష్క నటించిన ఈ సినిమా 2006లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కీరవాణి సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా పాటల పరంగా కూడా దుమ్మురేపేసింది. విడుదలైన ప్రతిప్రాంతంలో వసూళ్ల ప్రవాహం కొనసాగింది. అలాంటి ఈ సినిమాకి వెంటనే సీక్వెల్ చేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు. ఆ సినిమాకి సీక్వెల్ చేయాలని ఒక బడా నిర్మాత భావించడంతో ఆ సీక్వెల్ కి విజయేంద్ర ప్రసాద్ కథను రాశారు. అయితే రాజమౌళి చేసే అవకాశం లేదు .. ఎందుకంటే ఇప్పట్లో ఆయనకు ఖాళీ లేదు. ఈ నేపథ్యంలో విజయేంద్ర ప్రసాద్ దగ్గర కథ తీసుకున్న ఆ నిర్మాత సంపత్ నంది దర్శకత్వంలో 'విక్రమార్కుడు 2' చేయడానికి ప్రయత్నాలు మొదలెట్టాడని చెప్పుకుంటున్నారు. 'విక్రమార్కుడు 2' కూడా పూర్తిగా మాస్ అంశాలు ఉన్న సినిమా. మాస్ పల్స్ తెలిసిన వినాయక్ .. హరీశ్ శంకర్ .. గోపీచంద్ మలినేని అంతా కూడా ఎవరి ప్రాజెక్టులతో వాళ్లు బిజీగా ఉన్నారు. అందువలన ఆ నిర్మాత సంపత్ నందికి ఈ సినిమా దర్శకత్వ బాధ్యతను అప్పగించినట్టుగా చెబుతున్నారు. గతంలో రవితేజ హీరోగా సంపత్ నంది 'బెంగాల్ టైగర్' సినిమా చేశాడు. ఈ సినిమా మాస్ ఆడియన్స్ ను ఒక ఊపు ఊపేసింది. కథాకథనాల పరంగానే కాకుండా పాటల పరంగా కూడా అదరగొట్టేసింది. అందువలన సంపత్ నంది రంగంలోకి దిగిపోయాడు. రవితేజను ఒప్పించడానికి తనవంతు ప్రయత్నం తాను చేశాడు. కానీ ప్రస్తుతం రవితేజ వరుస సినిమాలతో తీరిక లేకుండా ఉన్నాడు. ఇటీవలే 'ఖిలాడి' పూర్తి చేసిన ఆయన 'రామారావు ఆన్ డ్యూటీ' షూటింగులో బిజీగా ఉన్నాడు. ఇక త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో ఒక సినిమాను పట్టాలెక్కిస్తున్నాడు. అందువలన ఆయన తనకి కుదరదని చెప్పినట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది. రాజమౌళి కాకుండా ఆ సీక్వెల్ కి మరొకరు న్యాయం చేయలేరనే ఉద్దేశంతోనే రవితేజ అలా అని ఉండొచ్చని చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ బడా నిర్మాత .. సంపత్ నంది ఇద్దరూ కూడా ఈ సిక్వీల్ ను మరో మాస్ హీరోతో రూపొందించాలనే నిర్ణయానికి వచ్చినట్టుగా చెప్పుకుంటున్నారు. అసలు రాజమౌళి కాకుండా .. రవితేజ లేకుండా చేసేది సీక్వెల్ ఎలా అవుతుంది? అప్పుడు ఆ టైటిల్ ఎలా సెట్ అవుతుంది? అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నవారి సంఖ్య పెరుగుతోంది. అవసరమైతే టైటిల్ మార్చుకుంటారటగానీ సీక్వెల్ చేయాలనే ఆలోచన మాత్రం మార్చుకోరట. సీక్వెల్ తప్పకుండా ఉంటుందనే అంటున్నారు. ఇక హీరోగా ఎవరు ఎంట్రీ ఇస్తారో ఎప్పుడు ఈ ప్రాజెక్టను పట్టాలెక్కిస్తారో చూడాలి.

# రిపబ్లిక్ సినిమా పై హీరో నవదీప్ ఇంట్రస్టింగ్ కామెంట్స్!

సాయి ధరమ్ తేజ్ హీరోగా, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్ గా దేవకట్టా దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం రిపబ్లిక్. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకుల నుండి, అభిమానులు నుండి విశేష ఆదరణ దక్కించుకుంది. ఈ చిత్రం పై ఇప్పటికే పలువురు ప్రముఖులు, అభిమానులు స్పందిస్తూ, కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఈ చిత్రం గురించి హీరో, నటుడు నవదీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తను సింధూరం చూసినప్పుడు తనకు 11 ఏళ్లు అని, ఆ వయసులో ఈ చిత్రం తనను ఎంతో కలచి వేసింది అంటూ చెప్పుకొచ్చారు. అప్పటి సమాజపు ప్రవర్తన గురించి అది నన్ను ఎలా కదిలించిందో ఇప్పటికీ గుర్తు ఉంది అని తెలిపారు. అదే విధంగా రిపబ్లిక్ నిన్న రాత్రి చూశా అని, అలానే అనిపించింది అంటూ చెప్పుకొచ్చారు. చాలా బావుంది అని, ఈ చిత్రం తో విజయం సాధించిన సాయి ధరమ్ తేజ్ కి, దేవాకట్టా కి శుభాకాంక్షలు తెలిపారు.








Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989